రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లా నందు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 265 | కర్నూలు | గురువారం, 8 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల నందు బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675


## మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

- విద్యార్థులతో ముచ్చటించి ధైర్యం చెప్పిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి7(ఆర్ఎన్ఎ) :**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం మెట్రోలో ప్రయాణించారు. ఇవాళ ఉదయం ఢిల్లీ మెట్రో వద్దకు చేరుకుని టికెట్ తీసుకుని ట్రైన్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పరీక్షల సమయం కావడంతో ధైర్యంగా ఉండాలని, ఒత్తిడికి లోనుకాకుడదని సూచించారు. పరీక్షల్లో మంచి ప్రతిభ చూపేందుకు సూచనలు చేశారు. ఆ తరువాత పలువురు ప్రయాణికులతో మాట్లాడారు. రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆ హోదాలో మెట్రోలో ప్రయాణించడం ఇదే తొలిసారి. నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని దిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణించి ఆశ్చర్యపరిచారు. ఆమెను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలారు. భారీ భద్రతతో కూడిన కాన్వాయ్ను వదిలి సామాన్యురాలిలా కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించారు. విద్యార్థులతో ముచ్చటించారు. రైల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట దిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ వికాస్ కుమార్ ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రాష్ట్రపతి భవన్ కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ను ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెట్రో పనితీరు, ఇతర వివరాలను డీఎంఆర్సీ ఎండీ వికాస్ కుమార్ రాష్ట్రపతికి వివరించారు. అనంతరం కొంతదూరం మెట్రో రైలులో ప్రయాణించారు. అమృత్ ఉద్యాన్గా పేరు మార్చిన మొఘల్ గార్డెన్స్తో పాటు రాష్ట్రపతి భవన్లోని ఇతర ఉద్యానవనాలను ప్రజలు సందర్శించేందుకు వీలుగా 'అమృత్ ఉద్యాన్-2024 ను ఇటీవల ప్రారంభించారు. మార్చి 31 వరకు ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది. దీని సందర్శనకు వెళ్లే పర్యటకుల కోసం దిల్లీ మెట్రో ఉచిత సేవలు ప్రారంభించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నాలుగో గేటు నుంచి ప్రయాణికులు ఉచితంగా రాష్ట్రపతి భవన్కు వెళ్లొచ్చని తెలిపింది.

## రూ.2లక్షల 86వేల 389కోట్లతో
# వార్షిక బడ్జెట్

- రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 30వేల 110 కోట్లు
- మూలధన వ్యయం రూ.30వేల 530 కోట్లు
- ద్రవ్యలోటు రూ.55వేల 817కోట్లు
- రెవెన్యూ లోటు రూ.24వేల 758 కోట్లు
- జీఎస్డీపీలో రెవెన్యూ లోటు 1.56శాతం
- జీఎస్డీపీలో ద్రవ్యలోటు 3.51శాతం
- మహాత్మాగాంధీ సందేశంతో బడ్జెట్ ప్రసంగం
- ఐదేళ్లుగా బ్జడెట్ ప్రవేశపెట్టే అవకాశం దక్కింది
- మేనిఫెస్టోను సీఎం జగన్ ప్రవిత గ్రంధంగా భావించారు
- 1.35లక్షల సచివాలయ ఉద్యోగాలు.
- 2.6లక్షల మంది వలంటీర్ల నియామకం
- రెవెన్యూ డివిజన్లను 55 నుంచి 78కి పెంపు
- ప్రతీ జిల్లాలో దిశ పీఎస్లను ఏర్పాటు చేశాం
- జిల్లాలసంఖ్య 13 నుంచి 26 కు పెంపు
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం
- 1000 పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్
- ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఐబీ విధానం
- రూ.3367కోట్లతో జగనన్న విద్యాకానుక
- 99.81 శాతం పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలు
- జగన్నన గోరుముద్ద కోసం రూ.1910కోట్లు ఖర్చు
- రూ.11901 కోట్లతో జగనన్న విద్యాదీవెన
- రూ.4267కోట్లతో జగనన్న వసతీ దీవెన
- విదేశీ విద్యాదీవెన కింద 1858 మందికి లబ్ది
- బోధనా ఆసుపత్రులకు 16,852 కోట్లు ఖర్చు
- నిర్విరామగా 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు
- ఫ్యామిలీ డాక్టర్ పేరుతో వినూత్న కార్యక్రమం
- వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25లక్షలకు పెంపు



ఆంధ్రప్రదేశ్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తన ఆఖరి బడ్జెట్ను ప్రవేశ పెట్టేసింది. ప్రస్తుతం సమావేశాల్లో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సభలో ప్రవేశ పెట్టారు. రెండు నెలల్లో ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రభుత్వ పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఇప్పటి వరకూ ఎవరూ చేయని పనులు వైసీపీ ప్రభుత్వం చేసిందని గర్వంగా చెబుతున్నానని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన అన్నారు. బడ్జెట్ ప్రసంగాన్ని మొదలుపెట్టే సమయంలో మహాత్మాగాంధీ సందేశంతో మొదలుపెట్టారు. గాంధీజీ, అబ్రహం లింకన్, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన ధ్యేయంగా జగన్ మోహన్ రెడ్డి పాలిస్తున్నారని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఏడు ప్రధాన లక్ష్యాలతో తమ ఐదేళ్ల పాలన సాగిందన్నారు. వాటిలో సాధించిన విజయాలను సభలో వివరించారు. ఐదేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందన్న ఆయన.. మేనిఫెస్టోను సీఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావించానన్నారు. సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, సంపన్న ఆంధ్ర, భూభద్ర ఆంధ్రను సాధించామని చెప్పుకొచ్చారు. - శ్రీచక్ర, అమరావతి

3

## బీసీ సంక్షేమానికి
# పెద్దపీట

### ఏకంగా రూ.71,740 కోట్లు కేటాయింపు

**అమరావతి,ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఇందులో ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేస్తూనే అభివృద్ధికి కూడా భారీగా నిధులు కేటాయించింది. బీసీ సంక్షేమానికి ఏకంగా రూ.71,740 కోట్లు కేటాయించి రికార్డు సృష్టించింది. బీసీల కోసం ఇప్పటికే ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్లకు ప్రభుత్వం ఈ బ్జడెట్లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించింది. రూ.20వేల కోట్లతో రాష్ట్రంలో నాలుగు ఓడ రేవుల నిర్మాణం చేపట్టనున్నట్లు బ్జడెట్లో ప్రకటించారు. కొత్తగా నిర్మించనున్న ఈ ఓడ రేవుల ద్వారా 75 వేల మంది కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో తాగునీటి పథకాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి గాను ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 10,107 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో10 కొత్త మెడికల్ కాలేజీలు, బోధనాస్పత్రులు, నాలుగు ఇతర ఆస్పత్రులు, మూడు నర్సింగ్ కాలేజీల ఏర్పాటుకు బ్జడెట్లో నిధులు కేటాయించారు.

## బడ్జెట్కు కేబినేట్ ఆమోదం

- డోన్లో హార్టికల్చరల్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలిటెక్నిక్ కాలేజ్
- పలు ఇతర అంశాలకు ఆమోదం

**అమరావతి, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం సమావేశమైన రాష్ట్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించడంతో పాటు పలు ఇతర నిర్ణయాలు తీసుకుంది. నంద్యాల జిల్లా డోన్లో కొత్తగా హార్టికల్చరల్ ఫుడ్ ప్రాసెసింగ్ పాలిటెక్నిక్ కాలేజ్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఈ హార్టీకల్చరల్ పాలిటెక్నికల్ కళాశాల పనిచేయనుంది. దీంతో పాటు డోన్లో వ్యవసాయం రంగంలో రెండేళ్ల డిప్లొమా కోర్సుతో వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ పరిధిలో ఈ కాలేజీ పనిచేయనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యూనివర్సిటీస్ (ఎస్టాబ్లిస్మెంట్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2016కు సవరణలు చేయడం ద్వారా బ్రౌన్ఫీల్డ్ కేటగిరిలో మూడు ప్రైవేట్ యూనివర్శిటీలకు కేబినెట్ అనుమతిచ్చింది. అన్నమయ్య జిల్లా రాజంపేటలో అన్నమాచార్య యూనివర్శిటీ, తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ, కాకినాడ జిల్లా సూరంపాలెంలో ఆదిత్య యూనివర్శిటీల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

## రాజకీయంగా పట్టు పెంచుకుంటున్న షర్మిల

- వ్యూహాత్మకంగా ఏపీ సమస్యలపై అడుగులు
- విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడాలని సవాల్
- ఏపీ సమస్యలపై తమతో కలసి రావాలంటూ పిలుపు
- అధికార, విపక్ష పార్టీలను నిలదీస్తూ లేఖలు




ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ దూకుడు పెంచారు. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎపి రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకునే లా సమస్యలపై నిలదీస్తున్నారు. అందులో అధికార, విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతున్నారు. గత నెలలో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. ఒకవైపు పార్టీని పరుగులు పెట్టించడంతోపాటు, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. - అమరావతి, శ్రీచక్ర

3


శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్లో పనిచేసేందుకు..

అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,

అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :

రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో 9963361675

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


## గత పాలకుల పాపాలను ఎండగట్టాల్సిందే!

వేసవి ప్రారంభానికి సూచికగా శివరాత్రికి ముందే సూరీడు మెల్లగా వేడెక్కుతున్నాడు. ఎండలు బాబోయ్ అనేలా సూర్యగమనం మొదలయ్యింది. ఇక ఈయేడు కూడా ఎండలు మండించనున్నాయి. ఇదే క్రమంలో ఎన్నికల వేడి కూడా అంటుకుంటోంది. ఏప్రిల్‌లో ఎండలు సుర్రుమనేనాటికి ఎన్నికల వేడి కూడా తారా స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. తాజాగా తెలంగాణలో ఈ వేడి మరింత రాజుకునే అవకాశం ఉంది. ఓ వైపు పార్లమెంట్ ఎన్నికలకు ముందే తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయిన్పటికీ, ఇప్పటికే శ్వేతపత్రాలతో గత కెసిఆర్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగట్టింది. ఇప్పుడు మరోమారు కాళేశ్వరం సహా అనేక ప్రాజెక్టుల్లో అవినీతి, ధరణి వంటి సమస్యలను ప్రస్తావించడం ద్వారా బిఆర్‌ఎస్‌ను ఎండగట్టడానికి సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో కృష్ణాప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడంపై ఎదురుదాడికి బిఆర్‌ఎస సిద్ధం అవుతోంది. దీంతో ఈ సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి. కెసిఆర్ అసెంబ్లీకి హాజరవుతారని అంటున్నారు. విపక్షం రేవంత్‌ను రెచ్చగొట్టి ట్రాప్‌లో పడేయాలని చూస్తుంది. అలాంటి ట్రాప్‌లో పడకుండా రేవంత్ రెడ్డి హుందాగా ఉండాలి. ఎందుకంటే రెచ్చగొట్టి రెచ్చిపోయేలా మాట్లాడించేలా చేస్తారని గుర్తించాలి. అయితే ఎన్నికల సమయంలో ఎలాంటి భాష వాడినా, ఎలాంటి విమర్శలు చేసినా చెల్లుతుంది. అధికారంలోకి వచ్చినందున సిఎం రేవంత్ రెడ్డి భాష విషయంలో సంయమనం పాటించాల్సిందే. హుందాగా ఉండాల్సిందే. మాటలను కూడా పరుషంగా వాడినా..అందులో అసభ్యత లేకుండా చూసుకోవాలి. రేవంత్ రెడ్డి రెండు నెలల పాటు సంయమనంగా ఉండగలిగారు. కానీ ఇప్పుడు ఆయన కొద్దగా మాటలతో కట్టు తప్పుతున్నారు. దారుణమైన భాషతో కేసీఆర్ పై ,బీఆర్ఎస్ పై విరుచుకపడుతున్నారు. ఆ భాష గతంలో కేసీఆర్ వాడిందేనని సమర్థించుకుంటున్నారు. రాజకీయాలు హుందాగా ఉండాలి. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ప్రజల ముందుంచాలి. తప్పు ఎవరిది ఒప్పు ఎవరిది అనేది.. నిజాలన్నీ ప్రజల ముందు పెడితే అర్థం చేసుకుంటారు. అందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలి. ఇంద్రవెల్లిలో నిర్వహించిన తెలంగాణ పునర్ నిర్మాణ సభలోనూ రేవంత్ రెడ్డి మాటలు తూలారు. ప్రభుత్వాన్ని పడగొడతామని మాట్లాడున్నారని వారిని పండబెట్టి తొక్కుతామని కట్టేసికొడతామని హెచ్చరికలు జారీ చేశారు. అయితే రెచ్చగొట్టేందుకు బిఆర్‌ఎస్ సిద్ధంగా ఉంది. వారి ట్రాప్‌లో పడి రెచ్చిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎంగా రేంవత్ రెడ్డిపై ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అనేది ఎప్పుడూ ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికే ప్రయత్నిస్తుంది. కెసిఆర్ అధికారంలో ఉండగా ప్రతిపక్షాలకు మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వలేదు. అసెంబ్లీలో ఏది మాట్లాడినా మైక్ ఇవ్వలేదు. ఇప్పుడు స్వేచ్ఛ ఇచ్చారు గనక బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు చాన్స్ వస్తే వదులుకోరని అందరికీ తెలుసు. తన ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన పని సీఎం మీదనే ఉంటుంది. కానీ మాటలు జారడం వల్ల ప్రతిపక్షానికి దొరికిపోతారు. విలువల పతనం కొనసాగుతుందన్న ఆందోళన ప్రజాస్వామ్య వాదుల్లో వినిపిస్తోంది. ముఖ్యమంత్రి స్థానానికి ఓ గౌరవం ఉంటుంది. దాన్ని కాపాడాల్సిన బాధ్యత.. ఆ సీటులో కూర్చున్న వారికే ఉంటుంది. నాడు కేసీఆర్ అలా చేశారని ఈ రోజు రేవంత్ రెడ్డి అంతకు మించి చేస్తే..రేపు వచ్చే వాళ్లు మరింత దిగజారుస్తారు. అప్పుడు పోయేది ఆయా వ్యక్తుల పరువు కాదు.. సీఎం హోదా పరువని గుర్తించుకోవాలి. ఇకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు కక్ష సాధింపులకు పాల్పడతారని అందరూ అనుకున్నారు. కానీ ఆయన అలాంటి కక్ష సాధింపులకు ఇంకా పాల్పడలేదు. అలాంటివేమీ ఉండవని ఆయన చెప్పారు. రెండు నెలలపాటు అలాగే పరిపాలనచేశారు. ఎందుకంటే కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎక్కువ. తెలంగాణలో కూడా అదే పరిస్థితి. కానీ రేవంత్ చాలా సున్నితంగా వ్యవహారాలను చక్కదిద్దుకుంటూ వెళు_న్నారు. ఐఎఎస్,ఐపిఎస్, దిగువ స్థాయి పోలీసు అధికారుల పోస్టింగ్‌లు, పదోన్నతులు, భూముల వివాదాలు వంటి విషయంలో ఎక్కడా పార్టీ నేతల్ని కూడా నొప్పించకుండా.. అలాగని పైరవీలకు తలొగ్గకుండా పని చేసుకుంటూ పోతున్నారు. విధాన పరమైన నిర్ణయాల విషయాల్లో కూడా ఆయన తొందరపాటు ప్రదర్శించడం లేదు. పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీ జీతాలిస్తున్నారు. నిధుల అందుబాటును బట్టి రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ లౌక్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాలను గవర్నర్ తమిళిసై అంగీకరించేలా చేయడంలో ఆయన అంతులేని లౌక్యాన్ని ప్రదర్శించారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతంలో తమిళిసై ప్రభుత్వ ప్రతిపాదనలు అనేకం పెండింగ్‌లో పెట్టారు. ఎంఎల్‌సిలుగా ప్రొ.కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎంపిక సులభమయ్యేలా సఫలీకృతమయ్యారు. తర్వాత కోర్టు స్టేటస్ కో విధించింది. అది వేరే విషయం. కేంద్రంతో కూడా ఘర్షణ పూరిత వైఖరి కాకుండా సయోధ్యతో వ్యవహరిస్తూ మెహదీపట్నంలో ప్రధాన సమస్యగా ఉన్న స్కైవాక్ నిర్మాణానికి ప్రధాన ఆటంకంగా ఉన్న రక్షణ శాఖ భూములను అప్పగించేలా చేయడంలో విజయ వంతమయ్యారు. మెట్రో రెండో దశ విస్తరణ లోనూ ఆయన రియల్ ఎస్టేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేయలేదు. లోక్‌సభ ఎన్నికలు జరిగే ఏప్రిల్‌లోపు, ఎన్నికల కోడ్ వచ్చేలోపు మరికొన్ని హామీలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసం పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో గత ప్రభుత్వ తప్పిదాలను కూడా ఎండగట్టాల్సిందే. అప్పుల పైనా నిలదీయాల్సిందే. అందుకు తగు విధంగా సన్నద్ధం కావాలి. విపక్షాన్ని దోషిగా నిలబెట్టాల్సిందే. తెలంగాణను అభివృద్ధి చేశామన్న ముసుగులో అప్పులు చేసిన బిఆర్‌ఎస్‌ను ప్రజలముందు దోషిగా నిలబెట్టే క్రమంలో కాంగ్రెస్ ముఖ్యనేతలు సమిష్టిగా పోరాడాలి.

## అమెరికాలో దారుణ ఘటన

**చికాగో, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

అమెరికాలో హైదరాబాద్ విద్యార్థిపై దుండగుల దాడికి పాల్పడ్డారు. సయ్యద్ మజాహిర్ ఆలీ అనే హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి చికాగోలోని ఇండియన్ వెస్లీయన్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. విద్యార్థిపై నలుగురు దుండగులు విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. తల, ముక్కు, నోటిపై సయ్యద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దుండగుల దాడిలో తీవ్ర గాయాలైన సయ్యద్ మజాహిర్ ఆలీ.. తనని కాపాడాలంటూ ఇండియన్ ఎంబసీ అధికారులకి ఫోన్ చేశాడు. హైదరాబాద్‌లో విద్యార్థి తల్లిదండ్రులు సైతం కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ దృష్టికి కుటుంబం తీసికెళ్లింది. తమ కుమారుడిని కాపాడాలంటూ సయ్యద్ మజాహిర్ ఆలీ కుటుంబ సభ్యులు కేంద్రమంత్రికి లేఖ రాశారు.

# మేడారంలో జనజాతర సందడి

- కన్నెపల్లిలో గుడిమెలిగే పండగ ప్రారంభం
- గిరి జాతరకు భారీగా తరలిరానున్న భక్తజనం

**ములుగు, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

ములుగు జిల్లా మేడారంలోని కన్నెపల్లిలో గుడిమెలిగే పండుగ ప్రారంభమైంది. మేడారంలోని సమ్మక్క, కన్నెపల్లిలో సారలమ్మ ఆలయాల్లో పూజారుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం మహాజాతర ప్రారంభానికి నాందిగా గుడిమెలిగే పండుగ చేస్తామని పూజారులు తెలిపారు. గుడిమెలిగే పండుగలో భాగంగా సమ్మక్క, సారలమ్మ ఆలయాల పైకప్పులను గడ్డితో పూజారులు కప్పారు. సమ్మక సారలమ్మ జాతర ఉండడంతో భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. భక్త జనసందోహంతో మేడారం సందడిగా మారనుంది. పెద్ద ఎత్తున్న బంగారాన్ని సమ్మక సారలమ్మకు భక్తులు సమర్పిస్తుంటారు. ప్రభుత్వం కూడా సదుపాయాలు కల్పించి, భక్తులకు ఇబ్బదులు రాకుండా చేస్తోంది. రెండేళ్ల కోమారు జరగే సమ్మక్క, సారలమ్మ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా ఘనతను చాటుకోనుంది. ఉత్తరాదిలో జరిగే కుంభమేళాకు తీసిపోని విధంగా ప్రజలు ఈ జాతరను ఆరాధిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తజనులు పోటెత్తుతున్న తీరు చూస్తుంటే మేడారంనకు ఉన్న ప్రత్యేకత వేరుగా చెప్పనక్కరలేదు. రెండేళ్లకు ఒకసారి వచ్చే జాతర కావడంతో పాటు తెలంగాణ గిరిజన జాతర కావడంతో ప్రపంచ గుర్తింపు దక్కింది..మేడారం ఉత్సవానికి జాతీయ హోదా రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటు న్నారు. అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటి నుంచే కృషి చేయాల్సి ఉంది. ప్రజల్లో ఎంతో భక్తి విశ్వాసం ఉంటే తప్ప ఈ జాతరకు ఇంతటి ఆదరణ దక్కదు. లక్షలాదిగా ప్రజలు నాలుగు రోజులుగా తరలివచ్చి గద్దెలను దర్శించుకుని అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తారు. అన్నింటికి మించి ప్రభుత్వం ఇక్కడ చేసిన ఏర్పాట్లు అమోఘం. ముఖ్యంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు అన్నీ తామై అధికారులను నడిపిస్తున్నారు. ఏటా లక్షలాదిగా తరలివచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకుం టున్నారు. మొక్కులు, పూజలతో మేడారం ఆధ్యాత్మిక వనంగా మారుతోంది. ఇక్కడి రావడం ఎంతో అదృష్టమని అత్యధికులు ఆనందపారవశ్యం చెందుతారు. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేమంటున్నారు. చిన్నపాటి కుగ్రామంలో లక్షలాది మందికి అధికారులు సకల ఏర్పాట్లు చేయడమంటే ఒక సవాలే. అయినా దానిని సక్రమంగా చేపట్టిన తీరు అభినందించకుండా ఉండలేం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సౌకర్యాలు అనుకున్న స్థాయిలో లేకున్నా ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికారులు తమ ప్రతిభను, చిత్తశుద్ధిని రెండేళ్ల కోమారు చాటుకుంటున్నారు. అధికారులు కూడా అంకిత భావంతో పని చేస్తారు. సమైక్య రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతరకు దక్కాల్సిన ప్రాముఖ్యం దక్కకుండా పోయింది. తెలంగాణ ఆత్మగౌరవానికి నిజమైన ఘన వారసత్వాన్ని అందించిన మహాతల్లుల జాతర ఏర్పాట్లకోసం ఈసారి దాదాపు 15కోట్లను కేటాయించారు. మేడారం సమ్మక్క- సారక్కలు ఆత్మగౌరవానికి, ధిక్కార సంస్కృతికి ప్రతీకలని చెప్పుకుంటారు. గిరిజనులు తమ ఆరాధ్యదైవాలను కొలిచే జాతర. నియంతృత్వ ధిక్కారానికి, పోరాట పటిమకు నిలువెత్తు ప్రతిరూపం. ఈ మహాజాతర ఘనంగా నిర్వహించాలన్న సంకల్పాన్ని ప్రభుత్వం ప్రకటించింది. మేడారం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ప్రకటించారు. ఈ మహాజాతర భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రపంచమే అబ్బుపడేరీతిలో ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి సీతక్క చెప్పారు. ఇకపోతే జంపన్న వాగులో నీరు లేకపోవడం వల్ల లక్నవరం చెరువు నుంచి నీటిని విడుదల చేయాల్సి వస్తోంది. భక్తులు అత్యంత పవిత్రంగా జంపన్నవాగులో స్నానమా చరిస్తారు. ఆ వాగు కలుషితం కాకుండా చూడాల్సి ఉంది. భక్తులు జాతర జరిగే సమయంలోనే కాదు.. ఇక్కడికి వచ్చి నిరంతరాయంగా వచ్చి తల్లుల దీవెనలు పొందుతున్నారు. గద్దెలను దర్శించి మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకను గుణంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేనివిధంగా గిరిజన సమాజమే కాదు మిగితా సమాజం తండోప తండాలుగా వచ్చి వెళ్తుంటారు. అందుకు అనుగుణమైన ఏర్పాట్లు చేస్తే భక్తులకు ఇబ్బందులు రావు. మేడారంలో నాలుగురోజులు జరిగే సమ్మక్క సారక్క మహాజాతర బుధవారం ప్రారంభమైంది. మేడారంలో గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించు కోవడానికి లక్షలాదిమంది తరలివస్తారు. భక్తితో మొక్కులు చెల్లించుకుంటారు. తల్లులిద్దరూ గద్దెలపై కొలువుదీరే నాటికి దర్శనానికి భక్తులు పోటెత్తుతారు. తెలంగాణ నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా తరలివస్తారు. ఆ సమయంలో క్యూలైన్లు, గద్దెల ప్రాంగణం కిక్కిరిసి పోతుంది. జంపన్నవాగు పుణ్యస్నానాలతో పులకించిపోతుంది. వనదేవతలకు ఎత్తుబంగారం, ఒడిబియ్యం తో మొక్కులు సమర్పించి తల్లీ సల్లంగ సూడు.. రెండేళ్లకోసారి వస్తాం అంటూ తిరుగు ప్రయాణం అవుతారు.

## విశాఖ ఉక్కు... పోలవరం పడకేసినట్లే

- కేంద్రంతో ప్రత్యక్ష పోరుకు కదలని నేతలు
- పోలవరం నిధులపై నిలదీయలేని బేలతనం
- ప్రజా ఉద్యమాలను లక్ష్యంచేయని కేంద్రం

**విశాఖపట్టణం,ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

ఎన్నికలకు మరో నెల మాత్రమే గడువు ఉంది. ఇప్పటికే రాజధాని రగడ అలాగే ఉండిపోయింది. పోలవరం పూర్తి కాలేదు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. అలాగే రాజధాని లేకుండా కాలం గడిపేశారు. దీనికితోడు విశాఖ ఉక్కు వ్యవహారంలో అధికార వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మౌనం వహిస్తోంది. కేంద్రాన్ని నిలదీసే చర్యలకు పూనుకోవడం లేదు. అధికార, విపక్షాలు ఉమ్మడిగా కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నాయి. అందరిదీ అధికార యావ కావడంతో కేంద్రం విషయంలో గట్టిగా పోరాడ లేకపోతున్నారు. ఈ విషయంలో కార్మికులు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ప్రజా సంఘాలు, లెఫ్ట్ పార్టీలు మాత్రమే వారికి మద్దతుగా పోరాడుతున్నాయి. కేంద్రం తీరును ఎండగట్టడం లో సిఎం జగన్ ఎందుకనో భయపడుతున్నారు. విశాఖ ఉక్కుపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సిఎం జగన్ ప్రధాని మోడీకి లేఖ రాసి చేతలు దులుపుకున్నారు. కేంద్రాన్ని ఇలదీసేంత బలం లేదని ఒప్పుకున్నారు. కేంద్రంలో మైనార్టీ ప్రభుత్వం ఉంటే తప్ప మనం నిలదీయలేమని రోక్షంగా అంగీకరించారు. అధికారంలో ఉన్నందున కేంద్రాన్ని నిలువరించే బాధ్యత నుంచి ఆ పార్టీ కూడా తప్పుకోజాలదు. నిజానికి దివంగత రాజశేఖర్ రెడ్డి లాంటివారు ఉండివుంటే ఇలా జరిగేదా అన్న ప్రశ్న వస్తోంది. ప్రధాని మోడీయే కాదు..సోనియాను కూడా ఎదరించే సత్తా ఉన్న నేత దివంతగ వైఎస్ మాత్రమే. ఆయన తనయుడిగా జగగన్ ఆ సత్తా చాటలేకపోతున్నారు. కార్యనిర్వాహక రాజధాని పేరిట విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ పునాదులను మరింత పటిష్ఠం చేసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విశాఖ స్టీల్ సవాల్ కానుంది. విశాఖకు రాజధానిని తరలిస్తున్నట్లు చెబుతున్న సిఎం జగన్ విశాఖకు మకుటాయమానంగా ఉన్న విశాక ఉక్కు విషయంలో నిర్లిప్త ధోరణిలో ఉన్నారు. అయినా విశాఖకు రాజధాని తరలించలేక పోయారు. ఇప్పటికైనా వివిధ అంశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేంద్రంపై ఒత్తిడి పెంచితేనే జగన్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కేంద్ర నిర్ణయాన్ని ప్రతిఘటిస్తారా? లేక రాజీ పడిపోతారా? అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.. ప్రత్యేక హోదాను అటకెక్కించినట్టుగా విశాఖ ఉక్కు విషయంలో కూడా మౌనంగా ఉండిపోతే జగన్‌కు నష్టమే తప్ప లాభం లేదని గుర్తించాలి. ముఖ్యమంత్రి జగన్ బాటలోనే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు కూడా కేంద్ర పెద్దలకు భయపడి విశాఖ ఉక్కు విషయంలో మెతక వైఖరి అవలంబిస్తే టిడిపికి కూడా పుట్టగతులు ఉండవు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల పక్షాన ముందుండి పోరాటం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా తెలుగుదేశంపై అధికంగా ఉంది. విశాఖ ఉక్కును కాపాడుకోవడానికైనా రాజకీయ పార్టీలు విభేదాలు పక్కనపెట్టి ఉమ్మడి పోరాటాలకు సిద్ధం కావాలి. రాజధాని కూడా లేకుండా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని కోసం రైతులు తమ భూములను త్యాగం చేస్తే, ఇప్పుడు వారిని ఎగతాళి చేస్తున్నారు. రాజధాని అమరావతి అంటే 29 గ్రామాల ప్రజల సమస్యగానే చూస్తున్నారు. అలాగే అదేదో చంద్రబాబు భూ సమస్యగా చూస్తున్నారు. దీంతోపాటు కేంద్రంతో ఢీకొనలేని స్థితిలో సిఎం జగన్ ఉన్నారు. రాజధాని ఉన్నా లేకపోయినా ఒక్కటే అన్న ధోరణి కనిపిస్తోంది. దీంతో అమరావతి అస్తిత్వం ప్రశ్నార్థకంగా మారింది. భూములిచ్చిన రైతులు చేస్తున్న పోరాటం అధికార పార్టీని కదిలించలేక పోతోంది. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా రాజధాని వ్యవహారం తమది కాదన్నట్లుగా ఉదాసీనంగా ఉంటున్నారు. అమరావతి తర్వాత పోలవరం ప్రాజెక్టు కూడా ఈ జాబితాలో చేరిపోయింది. పూర్తిస్థాయిలో రిజర్వాయర్ నిర్మించడానికి అవసరమైన నిధులు ఇవ్వడానికి కేంద్రం ససేమిరా అంటున్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా నోరెత్తలేక పోతోంది. మొన్నటి బడ్జెట్‌లో సవరించిన అంచనాలపై మాటమాత్రంగా అయినా ప్రస్తావించలేదు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం అని చెప్పు కోవడమే తప్ప నేతలు అలా భావిస్తున్నట్టుగా లేదు. అమరావతికి, పోలవరానికి పట్టిన గతి తెలిసి కూడా ప్రజల్లో కనీసం చైతన్యం లేకపోవడాన్ని గమనించిన కేంద్రం ఇప్పుడు విభజన హామీలపై పెద్దగా స్పందించడం లేదు. బీజేపీ నాయకులకు కూడా ప్రధాన సమస్యలపై కేంద్రంతో పోరాడే ధైర్యం చాలడం లేదు. త్యాగాల పునాదుల మీద నిర్మించిన విశాఖ ఉక్కును అమ్మేస్తామని చెబుతున్నా బిజెపి నేతలు నోరు మెదపడం లేదు. కేందప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాలు ఉద్యమిస్తున్నా పట్టించుకోవడం లేదు. జనసేన సహకారంతో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు సవాలు విసురుతున్న తరుణంలో ఈ మూడు ప్రధాన సమస్యలపై ఎలాంటి వైఖరి తీసుకోబోతున్నారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్య ఉంది.

## పర్యాటక కేంద్రంగా మేడారం అభివృద్ధి

- నిధుల కోసం ప్రభుత్వంలో చర్చిస్తాం
- జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి: సీతక్క

**ములుగు, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**



మేడారం జాతర అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క అన్నారు. మేడారం జాతర ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాల కల్పనపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ అధికారులను పురమాయిస్తున్నారు. జాతర పరిసరాల్లో ఉన్న రోడ్లను డబుల్ విస్తరించి భక్తులు ఎక్కడ కూడా ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతర పరిసరాలను మరింత విస్తరింపజేసేందుకు అవసరమైన భూసేకరణ కూడా చేపట్టడానికి సుముఖత వ్యక్తం చేశారు. మేడారాన్ని కుంభమేళా తరహాలో తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. జాతరలో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మేడారం జాతర వరకు ఉన్న దారులను పూర్తిగా విస్తరింపజేస్తే భక్తులకు ట్రాఫిక్ సమస్య తలె త్తకుండా ఉంటుందన్నారు. ఈసారి జాతరలో భక్తులకు తాగునీటి వసతి, టాయిలెట్స్‌ను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేశామన్నారు. మేడారంలో కాలుష్యం తలెత్తకుండా పారిశుద్ధ్యం పనులు కూడా ఎప్పటికప్పుడు చేపట్టామని అన్నారు. రాబోయే రోజుల్లో జాతరను మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. మేడారాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం శాశ్వత పనులు చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. జాతరన నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించామని మంత్రి సీతక్క తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. జాతరలో మరిన్ని శాశ్వత ఏర్పాట్లు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కృషి

- 800మందికి కారుణ్య నియామకాలు
- మహాలక్ష్మితో ఆక్యుపెన్సీ పెరిగిందన్న పొన్నం

**హైదరాబాద్, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

టీఎస్ ఆర్టీసీ ప్రజల సంస్థ అని, అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికిపైగా నియామకాలు ఇవ్వడం జరుగుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇది నిరంతర పక్రియ అని, అందులో భాగంగా ఈరోజు కొంతమంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్టీసీ సంస్థను తిరిగి తెలంగాణ ప్రజలకు నంబర్ 1 రవాణా సంస్థగా ఉంచే ప్రయత్నం జరుగుతోందన్నారు. గతంలో కరోనా, సమ్మె కారణంగా ఆర్టీసీకి పలు సమస్యలు ఏర్పడ్డాయని, వాటన్నిటిని అధిగమించడానికి ప్రభుత్వ సహకారం తీసుకుంటుందని మంత్రి పొన్నం అన్నారు. నూతనంగా మహాలక్ష్మి కార్యక్రమం ద్వారా ఉచితంగా మహిళలకు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 14 న్నర కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారన్నారు. అక్యూపెన్సీ రేషియో బస్ స్టాండ్‌లు ఖాళీగా ఉన్న పరిస్థితి నుంచి బస్సుల్లో కిక్కిరిసి ప్రయాణం చేస్తున్న సందర్భంలో నూతన బస్సుల కొనుగోలు, నూతన సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేబినెట్ సహకారంతో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మార్గదర్శకంలో ముందుకు వెళుతున్నామని, ప్రజలంతా సహకరించాలని కోరారు. ఆర్టీసీ మనందరిదని దానిని కాపాడుకోవాలన్నారు. ఆర్టీసీని ముందుకు తీసుకుపోవడంలో అందరి సలహాలు కోరుతూ ఆర్టీసీ సంస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పులు చేర్పులు చేసే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# రాజకీయంగా పట్టు పెంచుకుంటున్న షర్మిల

- **వ్యూహాత్మకంగా ఏపీ సమస్యలపై అడుగులు**
- **విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడాలని సవాల్**
- **ఏపీ సమస్యలపై తమతో కలసి రావాలంటూ పిలుపు**
- **అధికార, విపక్ష పార్టీలను నిలదీస్తూ లేఖలు**

**అమరావతి, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజకీయ దూకుడు పెంచారు. వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తున్నారు. ఎపి రాజకీయాల్లో తన ప్రత్యేకతను చాటుకునే లా సమస్యలపై నిలదీస్తున్నారు. అందులో అధికార, విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతు న్నారు. గత నెలలో పార్టీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. ఒకవైపు పార్టీని పరుగులు పెట్టించడంతోపాటు, మరోవైపు రాష్ట్ర ప్రయోజనాల విషయంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రత్యేక హోదా సహా పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన సీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు నిధుల అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రధానికి లేఖ రాశారు. అనంతరం.. ఢిల్లీలోని ఏపీ భవన్ కేంద్రంగా నిరసన కూడా వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకుని రావాలని కోరుతూ..ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు లేఖలు సంధించారు. వేర్వేరుగా రాసిన ఈ లేఖల్లో విషయం ఒక్కటే అయినా షర్మిల.. రాష్ట్ర సమస్యలను ప్రస్తావించారు. వీటిపై ఇప్పుడే స్పందిం చాలని.. ఎన్నికల వేళ కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని ఆమె సూచించారు. ఏపీ సీఎం జగన్‌కు, టీడీపీ అధినేత చంద్రబాబుకు రాసిన లేఖల్లో షర్మిల.. పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేక హోదా సహా విభజన హామీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల హక్కు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లుగా చేసిన ద్రోహం అసెంబ్లీ వేదికగా చర్చించి హామీలన్నింటినీ వెంటనే అమలు చేసేందుకు అసెంబ్లీలో ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల హక్కుల తీర్మానాన్ని వెంటనే ఆమోదించి కేంద్రానికి, రాష్ట్రపతికి పంపాలని సీఎం జగన్‌కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం గడిచిన పదేళ్లలో అటు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో మొదటి ఐదేళ్లు టీడీపీ, ఇప్పుడు వైసీపీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్నా పునర్విభజన చట్టంలో పొందు పరిచిన హామీలు ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం, అత్యంత బాధాకరమని షర్మిల పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో భాగంగా ప్రత్యేక హోదా సహా పోలవరానికి జాతీయ హోదా వంటి ముఖ్యమైన హామీలు పొందుపరిచారు. కానీ విభజన అనంతరం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ ఆ హామీలను పూర్తిగా పక్కనపెట్టేసింది. నాడు బీజేపీతో అప్రకటిత పొత్తులో ఉన్న మీ పార్టీ.. ఐదున్నర కోట్ల ప్రజల ఆశలను, ఆశయాలను తీర్చే హామీలను సాధించుకోవడానికి పోరాటం చేయలేదని తన లేఖలో షర్మిల ప్రస్తావించారు. జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామనే వాగ్దానంతో 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కానీ పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పుడైనా విభజన సమస్యలపై స్పందించాలని షర్మిల సూచించారు. 2014లో అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బీజేపీతో పొత్తులో ఉండి కూడా ప్రత్యేక హోదా సాధించలేకపోయాం. అటు పోలవరం పునరావాసంతో కలిపి వ్యయం భరిస్తూ కేంద్రం కట్టాలని చట్టంలో ఉన్నా నేటికీ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు కదలట్లేదు. అయినా విభజన హామీలపై టీడీపీ నిలదీసే ప్రయత్నం చేయడం లేదు. హోదా కావాలని ఒకసారి, హోదా అవసరం లేదని మరోసారి మాట మారుస్తూ ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆశలపై నీళ్లు చల్లిన మీరు ఇప్పటికైనా కళ్లు తెరవాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు సూచించారు. విభజన జరిగి పదేళ్లయినా ఇప్పటికీ ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు నైరాశ్యంలో ఉండి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏంటని అల్లాడిపోతున్నారు. తమ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే విభజన హామీల అమలు కోసం ఎదరు చూస్తున్నారు. ఆనాడు సిరి సంపదలు, సంక్షేమం, అభివృద్ధితో పాటు దేశానికే అన్నపూర్ణగా ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం, నేడు అన్నిరంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్న విషయాన్ని మీరు గమనిస్తూనే ఉన్నారు. ప్రత్యేక హోదా అన్నిటికీ సంజీవని అని చెప్పిన మీ పార్టీ.. మళ్లీ మాతో కలిసి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం పోరు ఉధృతం చెయ్యాలని మేము కోరుకుంటున్నాం అని షర్మిల తెలిపారు. ప్రజల గొంతుకగా, వారి ఆశలకు దర్పణంగా, నిబద్ధతతో విభజన హామీలపై కలిసి పోరాడదామని కాంగ్రెస్ పార్టీ తరఫున షర్మిల పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రతిపక్షాలన్నీ ఏకమై, రాజకీయాలకు అతీతంగా, రాష్ట్రంకోసం నిలబడి, కలబడాలని పిలుపునిస్తున్నాము. అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి ఢిల్లీలో మన రాష్ట్ర గళం విప్పాలని ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని, ఒత్తిడి తీసుకురావాలని, దీనికోసం మీరు మాతో కలిసిరావాలని విజ్ఞప్తి చేస్తున్నము. దీనికి మీరు చొరవ చూపితే, కాంగ్రెస్ అన్నివిధాలుగా సహకరిస్తుందని, రాష్ట్ర భవిష్యత్తు తరవాతే మాకు ఏదైనా అని కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తున్నామని షర్మిల పేర్కొన్నారు.

# రూ.2లక్షల 86వేల 389కోట్లతో వార్షిక బడ్జెట్

**అమరావతి, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తన ఆఖరి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేసింది. ప్రస్తుతం సమావేశాల్లో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సభలో ప్రవేశ పెట్టారు. రెండు నెలల్లో ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రభుత్వ పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఇప్పటి వరకూ ఎవరూ చేయని పనులు వైసీపీ ప్రభుత్వం చేసిందని గర్వంగా చెబుతున్నానని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన అన్నారు. బడ్జెట్ ప్రసంగాన్ని మొదలుపెట్టే సమయంలో మహాత్మా గాంధీ సందేశంతో మొదలుపెట్టారు. గాంధీజీ, అబ్రహం లింకన్, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన ధ్యే యంగా జగన్ మోహన్ రెడ్డి పాలిస్తున్నారని బుగ్గన రాజేం ద్రనాథ్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఏడు ప్రధాన లక్ష్యాలతో తమ ఐదేళ్ల పాలన సాగిందన్నారు. వాటిలో సాధించిన విజయా లను సభలో వివరించారు. ఐదేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందన్న ఆయన.. మేనిఫెస్టోను సీఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావించానన్నారు. సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, సంపన్న ఆంధ్ర, భూభద్ర ఆంధ్రను సాధించామని చెప్పుకొచ్చారు. పాలనా పరమైన పునర్నిర్మాణంలో భాగంగా 13 కొత్త జిల్లాలు, 26 కొత్త రెవెన్యూ డివిజన్లు, పోలీసు డివిజన్లు ఏర్పాటు చేశామన్నారు. కొత్త రెవెన్యూ, పోలీసు డివిజన్లను కుప్పంలో కూడా ఏర్పాటు చేశామన్నారు. అందరికీ సమానంగా పాలన అందాలనే వికేంద్రీకరణ చేసినట్లు చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.2356 కోట్లతో పనులు చేపట్టామన్నారు. సామర్థ్య ఆంధ్రా ద్వారా మానవ వన రులపై పెట్టుబడి పెడుతున్నామన్నారు. మానవ మూలధన అభివృద్ధికి గత ఐదేళ్లుగా ప్రాధాన్యతా క్రమంలో పెట్టుబడి పెట్టినట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానాంశాలు పరిశీలిస్తే... ప్రభుత్వ నడవడానికి అనుకూలంగా ఉండేలా ఈ బడ్జెట్ తీసుకొచ్చారు. వార్షిక బ్జడెట్‌ను రూ.2లక్షల 86వేల 389కోట్లుతో సభ ముందుకు తీసుకొచ్చారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 30వేల 110 కోట్లుగా చూపించారు. మూలధన వ్యయం రూ.30వేల 530 కోట్లుగా చెప్పారు. ద్రవ్యలోటు రూ.55వేల 817కోట్లు ఉన్నప్పుట పేర్కొన్నారు. రెవెన్యూ లోటు రూ.24వేల 758 కోట్లు. జీఎస్డీపీలో రెవెన్యూ లోటు 1.56శాతం ఉంటే... జీఎస్డీపీలో ద్రవ్యలోటు 3.51శాతం ఉంది. పాలనా వికేంద్రీకరణ- గడప వద్దకే పాలన అన్న కాన్సెప్టులో ప్రజల సాధికారత, వికేంద్రీకరణ సుపరిపాలనకు ముఖ్యమైనవి. వీటిని ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు చాలా చర్యలు తీసుకున్నాం. గ్రామస్థాయి నుంచి పాలన పటిష్ట పరచడానికి చర్యలు తీసుకున్నాం. వికేంద్రీకరణలో భాగంగా పోలీసు, జిల్లా పునర్వవస్థీకరణెళి కాకుండా మరెన్నో చర్యలు తీసుకున్నాం అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ వ్యయం కోస సంవరించిన అంనచాలు 2,28,237,77 కోట్లు అయితే మూల ధన వ్యయం కోసం 27,308.12 కోట్లు, రెవెన్యూ లోటు దాదాపు 31,534.94 కోట్లు, అదే కాలానికి ద్రవ్య లోటు దాదాపు 60,153.59 కోట్లు, ఇది జీఎస్‌డీపీలో వరుసగా 2.19 , 4.18 శాతంగా ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,86, 389 కోట్లతో ఓటాన్ అకౌంట్ బ్జడెట్‌ను ప్రవేశపెట్టింది. రూ. 2,30,110 కోట్లు రెవెన్యూ వ్యయం, రూ.30,530 కోట్ల మూలధన వ్యయంగా పేర్కొంది. రూ.24,758 కోట్ల రెవెన్యూ లోటు, రూ.55,817 కోట్ల ద్రవ్యలోటు ఉన్నట్లు తెలిపింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 3.51 శాతం ద్రవ్యలోటు, జీఎస్‌డీపీలో రెవెన్యూలోటు 1.56 శాతమని ఆర్థిక బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. లక్ష35వేల మంది ఉద్యోగాలతో గ్రామ సచివాలయాల ఏర్పాటు చేశామన్నారు. రెండున్నర లక్షల మంది వాలంటీర్లతో గడపగడపకూ పాలన అందుతుందన్నారు. ప్రతి విద్యార్థికి టోఫెల్ ధృవీకరణ పత్రం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, విద్యా ప్రమాణాల మెరుగు కోసం 9,52,927 ట్యాబ్‌లను పంపిణీ, 34.30లక్షల మంది విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచామన్నారు. వెయ్యి స్కూళ్లలో సీబీఎస్ఐ సిలబస్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్, వైస్సార్ లాంటి దర్శానికుల ఆలోచనతో ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. రాష్ట్ర సమస్యల్ని పాత, మూసపద్ధతులతో కాకుండా సరికొత్త విధానాల్ని అవలంభించామన్నారు. పాలనా వికేంద్రీకరణతో పౌరసేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. పాలనా విభాగాలను పునర్వవస్థీకరించి అన్ని వర్గాల వారికి సాధికారత అందించామని చెప్పారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీకి సిద్ధం చేసేలా పాఠశాల్లలో ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశపెట్టామన్నారు. వెయ్యి పాఠశాలల్లోని 4,39,395 మంది విద్యార్థులను సీబీఎస్ఈ పరిధిలోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ పాఠ్యప్రణాళిక, ప్రతీ విద్యార్థికి టోఫెల్ ధ్రువీకరణ పత్రాన్ని అందించేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్త పారిశ్రామిక విధానంతో సంపన్న ఆంధ్రా..రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలతో భూభద్ర ఆంధ్రాగా ఆంధప్రదేశ్ మారిందని తెలిపారు. ఇప్పటి వరకూ ఎవరూ చేయని పనులు జగన్ ప్రభుత్వం చేసిందని పేర్కొన్నారు. సుపరిపాలన ఆంధ్ర, సామర్థ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణాంధ్ర, సంక్షేమాంధ్ర, సంపన్న ఆంధ్ర, భూభద్ర ఆంధ్రను సాధించామన్నారు. కొత్త రెవెన్యూ, పోలీస్ డివిజన్లను కుప్పంలోనూ ఏర్పాటు చేశామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.2356 కోట్లతో పనులు చేపట్టామన్నారు. సామర్థ్య ఆంధ్రా ద్వారా మానవ వనరులపై పెట్టుబడి పెడుతున్నామని, మానవ మూలధన అభివృద్ధికి ఐదేళ్లుగా ప్రాధాన్యతాక్రమంలో పెట్టుబడి ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ట్యాబ్‌లను అందించడం ద్వారా బోధన, అభ్యాస ఫలితాలు మెరుగయ్యా యన్నారు. నాల్గో తరగతి నుంచి 12వ తరగతి వరకు 34.30లక్షల మంది విద్యార్థులు మరింత ప్రతిభావంతులయ్యారన్నారు. నాడు నేడు ద్వారా ఐదేళ్లలో 99.81శాతం పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు అందించామన్నారు. మొత్తం రూ.7,163 కోట్లు ఖర్చు చేశామన్నారు. సంపూర్ణ పోషణ, గోరుముద్ద పథకాల ద్వారా పోషణా లోపాన్ని 2023 నాటికి 6.84 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. విదేశీ విద్యాదీవెన ద్వారా 1,858 మంది విద్యార్థులకు ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకున్నామని బుగ్గన వివరించారు.

# లివిజయవంతమయిన సర్పంచ్‌లు చలో అసెంబ్లీ- బిర్రు ప్రతాప్ రెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 7(శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు గురి చేసినా, రెండు రోజుల ముందే సర్పంచులను హౌస్ అరెస్ట్ చేసినా , అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో వేలాది మంది పోలీసులను పెట్టినా వాటన్నిటినీ దాటుకుని రాష్ట్ర నలుమూలల నుంచి రాజకీయాలకతీతంగా సర్పంచులు పాల్గొని చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచులు అందరికీ అభినందనలు. 3.5 కోట్ల గ్రామీణ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు,రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి దారి మళ్లించిన సర్పంచుల నిధులు 8629కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల ఖాతాలో జమ చేసేంతవరకు మరియు సర్పంచుల 16 డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామ న్నారు. నవ్యాంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతవరకు అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లి నిరసన తెలియజేసిన మొట్టమొదటి సంఘం మా సర్పంచుల సంఘం అని బిర్రు ప్రతాప్ రెడ్డి తెలియజేసారు. ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఆరంభం మాత్రమేనని, ముందు ముందు మా అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో ఉద్యమం మరింత తీవ్రం చేసి ప్రభుత్వానికి మా సర్పంచుల సత్తా ఏంటో చూపిస్తామని బిర్రు ప్రతాప్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## మయన్మార్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు

- **రఖైన్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు**
- **అటువైపు వెళ్లొద్దని భారతీయులకు ప్రభుత్వం హెచ్చరిక**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలో భద్రతా పరిస్థితులు క్షీణిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక అడ్వైజరీ జారీ చేసింది. హింసాకాండ పెరిగిపోతుండడంతో భారతీయ పౌరులు ఎవరూ ఆ రాష్ట్రానికి వెళ్లొద్దని సూచించింది. హింసాత్మక పరిస్థితులతోపాటు టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో అంతరాయం, నిత్యావసర వస్తువుల కొరత వంటి దారుణ పరిస్థితులు నెలకొన్నాయని వివరించింది. ఇలాంటి పరిస్థితుల కారణంగా అక్కడికి వెళ్లొద్దని, ఇప్పటికే అక్కడ ఎవరైనా ఉంటే తక్షణమే ఆ రాష్ట్రం నుంచి వెళ్లిపోవాలని భారతీయులను కోరింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక అడ్వైజరీని విడుదల చేసింది. కాగా మయన్మార్‌లో ఫిబ్రవరి 1, 2021న సైనిక ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు డిమాండ్ చేస్తూ తీవ్రస్థాయిలో హింసాత్మక నిరసనలు జరుగుతు న్నాయి. రఖైన్ రాష్ట్రంతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో గతేడాది అక్టోబర్ నుంచి సాయుధ జాతి సమూహాలు, మయన్మార్ మిలిటరీ మధ్య తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్నాయి. ఫలితంగా అక్కడ హింసాకాండ నెలకొంది. ఈ హింస గతేడాది నవంబర్ నాటికి కీలకమైన మయన్మార్ పట్టణాలతో పాటు భారతదేశ సరిహద్దు సమీప ప్రాంతాలకు విస్తరించాయి. మయన్మార్ సైన్యం తన ప్రత్యర్థులు, సైనిక పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేస్తున్న వారిని లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు చేస్తోంది. ఈ పరిణామం మణిపూర్, మిజోరాం రాష్ట్రాల్లో శాంతిభద్రతకు ముప్పుగా పరిణమించే అవకాశాలున్నాయి. అందుకే ఈ పరిణామాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా భారత్‌కు మయన్మార్ వ్యూహాత్మక పొరుగు దేశాలలో ఒకటిగా ఉంది. మిలిటెన్సీ ప్రభావిత రాష్ట్రాలైన నాగాలాండ్, మణిపూర్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలతో మయన్మార్ 1,640 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటోంది. అందువల్ల అక్కడ ఇప్రభావం మన ప్రాంతంపై పడకుండా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుంది.

## బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య లోపాయకారి ఒప్పందం

- **త్వరలోనే బట్టబయలు అవుతుంది**
- **అందుకే పార్టీని వీడానన్న బీఆర్ఎస్ ఎంపీ**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయకారి ఒప్పందం కారణంగానే తాను బిఆర్ఎస్‌ను వీడడి కాంగ్రెస్‌లో చేరానని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. ఈ రెండు పార్టీల మధ్య రాజకీయ అవగాహన ఉందన్నారు. అంతర్గతంగా ఏ రకంగా ఒప్పందాలు జరుగుతున్నాయో రానున్న కాలంలో మీడియా మిత్రులు, అందరూ గమనిస్తారని పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ అన్నారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్నటువంటి రాజకీయ పరిస్థితుల్లో బీఆర్ఎస్ గెలిచే స్థానాలలో బీజేపీ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని... అలాగే బీజేపీ గెలిచే స్థానాలలో బీఆర్ఎస్ అంతర్గతంగా మద్దతు ఇస్తుందని భావిస్తున్నానని అన్నారు. తాను పార్టీ మారడానికి కారణాలు ముందే వివరించానని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఎంపీ సమాధానం ఇచ్చారు. తన నియోజకవర్గానికి సేవ చేయడం కోసం 18 ఏళ్ల సర్వీస్ వుండగానే రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని వెంకటేష్ తెలిపారు. తొలుత కాంగ్రెస్‌లో చేరి చెన్నూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయానని, తర్వాత టీఆర్ఎస్ నుంచి పెద్దపల్లి ఎంపీగా గెలిచానని చెప్పారు. ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సిద్దాంతాలు, ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న పరిణామాల కారణంగా ఆ పార్టీకి రాజీనామా చేశానన్నారు. పెద్దపల్లి ఎంపీగా రాష్ట్ర సమస్యలపై గళం బలంగా వినిపించానని, ఐదేళ్లు బీజేపీతో యుద్ధం చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అదే పార్టీతో చేతులు కలపడం తనకు నచ్చలేదని.. బాధించిందన్నారు. అందుకే తనకు రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. దేశాన్ని జాతి, మతం, కులం ఆధారంగా విభజిస్తున్న బీజేపీని వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో వంటి కార్యక్రమాలు తనను ప్రేరేపించాయని వెంకటేష్ తెలిపారు.

## ప్రభుత్వ తీరును తప్పు పట్టిన బీజేపీ నేత బండి

**కరీంనగర్, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఇప్పుడు మెలికలు పెడుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు రాకముందే ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాం డ్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథకాలు ఇస్తామని ఎన్నికల్లో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే.. పథకాలు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పథకాల అమలులో కొర్రీలు పెట్టకూడదన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గాలు చేసిందని.. ప్రజలను మోసం చేసిందని..కాంగ్రెస్ గత ప్రభుత్వంలా చేయొద్దని బండి సంజయ్ సూచించారు. ఇదే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌పై బండి సంజయ్ మండి పడ్డారు. భాష పట్ల నేతలు హద్దుల్లో ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు హద్దు మీరుతున్నారని, సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అహంకారం బయటకు వస్తోందని, సీఎం కుర్చీకి గౌరవం ఇవ్వాలని, ముఖ్యమంత్రి నే చెప్పుతో కొడతా అనడం కరెక్ట్ కాదని బండి సంజయ్ అన్నారు. సీఎంను చెప్పుతో కొడతా అనడం తప్పని, ఇంతకంటే సిగ్గు చేటు ఉంటుందా అని ప్రశ్నించారు. ఈనెలలోనే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వస్తోంది. ఈలోపే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు బండి సంజయ్. షెడ్యూల్ వచ్చేదాకా జాప్యం చేసి తప్పించుకునే యోచనలో కాంగ్రెస్ ఉందంటూ ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు బండి. హామీల అమలుపై దృష్టి మళ్లించాలని కాంగ్రెస్ చూస్తుంటే.. గత ప్రభుత్వ తప్పిదాలు బయటకు రాకుండా ప్రజల దృష్టి మళ్లించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# కారు ఢీకొని తల్లీ కూతురు మృతి







**పెద్దకడబూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సమీపంలో ఉన్న నలంద డిగ్రీ కళాశాల సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం కారు ఢీ కొన్న ప్రమాదంలో హనుమాపురం గ్రామానికి చెందిన జయలక్ష్మి (37), అక్షర (5)అనే తల్లీ కూతురు మృతి చెందారు. జయలక్ష్మి తన కూతురుతో కలిసి పొలంకు వెళ్తూ రోడ్డు దాటుతుండగా ఆదోని నుండి ఎమ్మిగనూరు వైపు వెళుతున్న కారు బలంగా ఢీ కొట్టింది. దీంతో తల్లి, కూతురు అక్కడికక్కడే మృతిచెందారు. బంధువులు మృతదేహాల వద్ద రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. హనుమాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలాన్ని చేరుకొన్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ తెలిపారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కర్నూలు పోలీసుల వాహనాల తనిఖీలు



- **భారీగా పట్టుబడిన నగదు మొత్తం విలువ రూ. 60 లక్షలు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్**

**కర్నూలు, ఫిబ్రవరి 7(శ్రీచక్ర):**

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున కర్నూలు జిల్లా సరిహద్దు పంచలింగాల చెక్ పోస్టు వద్ద పోలీసు అధికారులకు వచ్చిన సమాచారంతో తనిఖీలు చేపట్టారు. హైదరాబాదు నుండి బెంగుళూరు వెళుతున్న కె ఎస్ ఎం ప్రవేట్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న అనంత ఇంజనీరింగ్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ కంపెనీకి చెందిన జిలానీ, సుమన్ అనే వ్యక్తుల నుండి ఏలాంటి ఆధారాలు లేని రూ. 60 లక్షల నగదు ను కర్నూలు తాలుకా మరియు సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన 60 లక్షల నగదు ను రెవిన్యూ అధికారుల సమక్షంలో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణకు ఆదాయపు పన్ను శాఖ వారికి లేఖ వ్రాయడమైనది. ఈ తనిఖీల్లో పాల్గొన్న కర్నూలు తాలుకా సిఐ శ్రీధర్, సెబ్ ఎస్సై పృథ్వీరాజ్ మరియు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ప్రత్యేక అభినందించారు.

## నిరుద్యోగ యువత కష్టాలకు తెలుగుదేశం గెలుపే పరిష్కారం

- **కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్**



**కర్నూలు, ఫిబ్రవరి 7(శ్రీచక్ర):**

నిరుద్యోగులకు ఈ ప్రభుత్వంలో కన్నీళ్లే మిగిలాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని బిర్లా కాంపౌండ్‌లో ఉన్న అశోక స్టడీ సెంటర్‌లో నిరుద్యోగులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. తమ ప్రభుత్వ హయాంలో రెండు సార్లు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు. ఈ ఐదేళ్లుగా నోటిఫికేషన్ కోసం యువతీ, యువకులు ఎదురుచూసినా ఫలితం దక్కలేదన్నారు. తమ ప్రభుత్వం రాగానే నిరుద్యోగులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని భరత్ తెలిపారు. యువతీ, యువకులు కొందరు ముందుకొస్తే తానే స్వయంగా తీసుకొని వెళ్లి చంద్రబాబు, లోకేష్‌తో మాట్లాడిస్తానని చెప్పారు. తమ ప్రభుత్వం వస్తే 20 లక్షల ఉద్యోగాలు రాష్ట్రంలో వస్తాయన్నారు. ఇక కర్నూల్లో తనను గెలిపిస్తే పరిశ్రమలు తీసుకొచ్చి ఈ జిల్లాను మొత్తం అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు కానీ, తాను కానీ డబ్బుల కోసం రాజకీయాల్లో ఉండటం లేదన్నారు. ప్రజలకు మేలు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ విషయాలన్నీ యువత గ్రహించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఇష్టానుసారంగా తీసుకున్న నిర్ణయాలను తామొచ్చిన తర్వాత శుద్ధిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలను అందించాలని తహసీల్దార్ సురేష్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ గా సురేష్ బాబు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్వోలు, వీఆర్ఏలు తహసీల్దార్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలకు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఉన్నతాధికారులు అడిగే ప్రతి అంశంపై నివేదికలు ఇచ్చేందుకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మహేష్, ఆర్ఐ మహేష్, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో గవిగట్టు సురేష్ గతంలో విద్యుత్ షాక్ గురై మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చ్కైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి లు కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి కొద్ది రోజుల్లోనే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దగ్గర ఉండి కుటుంబానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు మాజీ ఎంపీటీసీ యల్లప్ప తెలిపారు. దీంతో రాంపురం రెడ్డి సోదరులకు కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ బొడ్డన్న, నీటి సంఘం అధ్యక్షులు లింగన్న గౌడ్, నాయకులు సోమప్ప ధని, మదిరె రాముడు, ఈరన్న, బ్రహ్మయ్య, వీరేష్, గంగాధర్, రమేష్, నరసింహ ఆచారి, మల్లయ్య, బజారి, బుడిజగ్గుల ఈరన్న, ప్రభుదాస్, కెంగారి తోలిరావు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థంగా ప్రజాసేవ చేసే తమ టి.జి కుటుంబం ద్వారానే కర్నూలు అభివృద్ధి

**కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్**



**కర్నూలు, ఫిబ్రవరి 7(శ్రీచక్ర):**

ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే తమ కుటుంబం ద్వారానే కర్నూలు అభివృద్ధి సాధ్యమని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని 22వ వార్డు బి.క్యాంపుకు చెందిన పలు కుటుంబాలు టిడిపి నేత బాలరాజు ఆధ్వర్యంలో టి.జి భరత్ సమక్షంలో టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తాను గెలిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని తెలిపారు. ప్రజలకు మంచి చేసే తమకు అందరూ మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రతి ఒక్కరూ సమస్యలే చెబుతున్నారన్నారు. కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల వాళ్లు ఇబ్బందులు పడుతూనే ఉన్నారని చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని ఆయన ముఖ్యమంత్రి అయితే ప్రజల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ ప్రభుత్వంలో రూ.5వేలు ఇచ్చి వలంటీర్లుగా తీసుకొని యువత ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేశారన్నారు. పార్టీలో చేరిన వారిలో పెద్ద పుల్లయ్య, చిన్న పుల్లయ్య, వీరయ్య, నగేష్, ఓబులేష్, అంజి, రాము, హరి, నాగరాజు, శివ, సుబ్బరాయుడు, మధు, దుర్గాదేవి, ఓబులమ్మ, కవిత, సావిత్రి, లలిత, సుబ్బలక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రంగారెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, భరత్, మధు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఆదోని సబ్ కలెక్టర్



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొనుటకు దరఖాస్తు చేసుకున్న వాటిని ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తహసీల్దార్ సురేష్ బాబుతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, మండల సర్వేయర్ తేజస్విణి, వీఆర్వో విక్రమ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు నెలల్లో ముగిస్తున్న హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు...పట్టుంచుకునే వారు కరువు



- **హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కె.పి.ఎస్. వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష డిమాండ్**

**కర్నూలు స్పోర్ట్స్, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు మరో నాలుగు నెలల్లో ముగిస్తుందని దీన్ని పట్టించుకునేందుకు ప్రధాన నాలుగు పార్టీలకు బరువైయిందని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన హామీల్లోని షెడ్యూల్ 9, 10 లో పొందపర్చిన సంస్థలకు సంబందించి సుమారు 1.42 లక్ష కోట్ల ఆస్తులు, రెవెన్యూ, ఇతర పంపకాలు నేటికి జరగలేదని ఈ విషయంపై నోరు మీదిపే వారు కరువయ్యారని అన్నారు. ఈ వాటా మనకు రాకపోవడంతో రాష్ట్రంలో అభివృద్ధి లేక తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఆస్తులు, రెవెన్యూ పంపకాలు జరిగేంత వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కె.పి.ఎస్ తరపున తాము డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడబూరులో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజవర్గం ఇంచార్జ్ తిక్కారెడ్డి ఆదేశాలు మేరకు క్లస్టర్ 9 ఇంచార్జ్ నరవ రమాకాంతరెడ్డి మరియు క్లస్టర్ 10 ఇంచార్జ్ బాబురావు స్వామి, శశిరేఖ, మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న ఇంటిగ్రేట్ శిక్షణ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉరుకుందు, యంకన్న, ఆర్టీఎస్ కో ఆర్డినేటర్ దశరథ రాముడు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల రహిత సమాజం మన ధ్యేయం



**కనిగిరి, ఫిబ్రవరి7 (శ్రీచక్ర) :**

బాల్య వివాహాల రహిత సమాజం మన ధ్యేయం అని ఎస్.బి.సి.సి సెల్ సభ్యులు కిరణ్ కుమార్ అన్నారు. కనిగిరి మండల పరిధిలోని బడుగులేరు గ్రామంలో బుధవారం బాల్య వివాహాల రహిత సమాజమే ధ్యేయంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ,మండల న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో,కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్,సార్డ్స్ సంస్థ, ఎస్.బి.సి.సి సెల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం,బాలిక వికాసం, పౌష్టికహారం పై అవగాహన కార్యక్రమం జరిగింది.బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం అబ్బాయికి 21 ఏళ్లు, అమ్మాయికి 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయకూడదన్నారు.ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఫోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. చేయి చేయి కలుపుదాం బాల్యవాహాముల నిర్మూలనకై ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు.గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సచివాలయం ఎ ఎన్ ఎం మల్లేశ్వరి,వి ఓ ఎ పి. శైలజ,ఎస్ బి సి సి సెల్ జిల్లా సభ్యులు,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ డైరెక్టర్ రమేష్ బాబు,కమ్యూనిటీ సోషల్ వర్కర్ జి.సలోమి,అంగన్వాడీ టీచర్లు వెంకటలక్ష్మి, శారమ్మ,ఆశా కార్యకర్త ప్రేమమ్మ, గ్రామస్తులు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్

- కార్యాలయం అందరికీ అందుబాటులో ఉంటుంది అందరూ ఉపయోగించుకోవాలి-దద్దాల
- కార్యాలయంలో సమాలోచనలు చేసుకొని పార్టీని విజయపథంలో నడిపించేందుకు నాయకులు కృషి చేయాలి - వైసిపి ఇన్చార్జ్



**కనిగిరి, ఫిబ్రవరి 7(శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం కార్యాలయాన్ని వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రారంభించారు ముందుగా పూజ కార్యక్రమాలు అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను వైసీపీ ఇన్చార్జిగా ప్రకటించడం జరిగిందని అన్నారు అలానే నియోజకవర్గంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు కార్యాలయంలో సీనియర్ నాయకులు అందరూ కలిసి పార్టీ కనిగిరి కొండపై వైసీపీ జండా ఎగరేద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి పిడిసిసి బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి పీసీపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి మాజీ జడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి కనిగిరి ఎంపీపీ ప్రకాశం పీసీ పల్లి ఎంపీపీ జఘన్య పిసి పల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, కనిగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత కనిగిరి నగర పంచాయతీ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, వై చర్మన్ పులి శాంతి, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి చెంచులు కమతం రమణారెడ్డ హెచ్ఎంపాడు మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ,బీసీ నాయకులు కాశయ్య, నాయకులు బాలకోటయ్య సింగిల్ విండో అధ్యక్షులు మోహన్ రెడ్డి పీసీపల్లి సింగల్ విండో చైర్మన్, వైసీపీ నాయకులు మూలె గోపాల్ రెడ్డి ,వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం, కనిగిరి నియోజకవర్గం పరిధిలోని ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు గృహ సారథులు మండల కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎండియు వాహనం ద్వారా రేషన్ సరుకుల ఇంటింటి పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలి

- జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



**కర్నూలు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర):**


నగరంలోని అన్ని క్లస్టర్లలో ఎండియు వాహనం ద్వారా రేషన్ సరుకుల ఇంటింటి పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఎండియు వాహన ఆపరేటర్లను మరియు వాలంటీర్లను ఆదేశించారు. బుధవారం నగరంలోని గణేష్ నగర్ మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీలలో జరుగుచున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆకస్మిక తనిఖీ గావించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ గణేష్ నగర్ మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీలో జరుగుచున్న రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు.నిత్యావసర సరుకుల పంపిణీలో ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ తో పాటు పోషక విలువలు కలిగిన రాగులను కూడా వినియోగించుకోవాలని కార్డుదారులకు సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న రేషన్ సరుకులు ఎండియు వాహనం ద్వారా మీ ఇంటి వద్దకే అందజేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎండియు వాహనాల ద్వారా చేస్తున్న రేషన్ పంపిణీని వాలంటరీలతో కలిసి క్లస్టర్ వారిగా పంపిణీ గావించాలని ఎండియు వాహన ఆపరేటర్లను ఆదేశించారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి కెవిఎస్ఎం ప్రసాద్, అర్బన్ ఏఎస్ఓ రామాంజనేయరెడ్డి తదితరు పాల్గొన్నారు.

## వెలుగు ఆధ్వర్యంలో పిఎంజిఈపి లోన్లపై బ్యాంకి మేనేజర్ అవగాహన



**కనిగిరి, ఫిబ్రవరి 7(శ్రీచక్ర) :**

పిఎంజిఈపి పథకం లోన్లపై లబ్ధిదారులకు పిసి పల్లి వెలుగు కార్యాలయంలో ఏపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వాసుదేవరావు, పీసీ పల్లి ఏపిఎం గడ్డం సత్యానందం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కొరకు ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన పీ ఎం జి ఈ పి ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఉన్నత స్థాయికి ఎదగాలంటే బ్యాంకుతో ఆర్థిక లావాదేవీలు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే లబ్ధిదారులని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతం కావడంతో ఏ మండలంలో అధిక సంఖ్యలో గేదెలు, గొర్రెలు మేకలకు అప్లై చేసుకోవడం జరిగిందని లబ్ధిదారులు ఈటిపై ఆర్థిక స్థితిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది,వెలుగు సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడం దురదృష్టకరం



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

అమరావతిలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచులను దారుణంగా అడ్డుకొని , బజార్లో ఈడ్చు కెళ్ళి అరెస్టు చేయడం హేయమైన చర్య అని కర్నూలు పార్లమెంట్ తెలుగు మహిళా అధికారి ప్రతినిధి నరవ శశిరేఖ తీవ్రంగా ఖండించారు. బుధ వారం పెద్దకడబూరులో ఆమె మాట్లాడుతూ సర్పంచులు తమ న్యాయమైన కోరికయైన తమ నిధులు తమకి ఇవ్వాలనే డిమాండ్ చేయడంలో ఎంత మాత్రం తప్పులేదన్నారు. సర్పంచుల నిధులను వెంటనే రిలీజ్ చేసి సర్పంచుల గౌరవాన్ని కాపాడాలని తెలుగు మహిళగా డిమాండ్ చేశారు సర్పంచులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను కాలరాయడం హేయమైన చర్య అని, గ్రామాలలో ప్రథమ పౌరులైన సర్పంచులకు ఘోర అవమానమని, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయడం బాధాకరమని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలకు రావలసిన నిధులు ఇచ్చి, వాటి గౌరవాన్ని కాపాడుతారని, రాబోయే కాలంలో సర్పంచులకు, ఎంపీటీసీలకు, జడ్పిటిసిలకు, కౌన్సిలర్లకు 10,000 రూపాయలు గౌరవ వేతనం ఇస్తారని తెలిపారు.

## రమాభాయి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

త్యాగాల తల్లి మాతా రమాభాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. కొత్త కూరగాయలు మార్కెట్ వద్ద గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మాతా రమాభాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జైభీమ్ ఫౌండేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, ప్రజా రచయిత డాక్టర్ మొగిలి దేవ ఇండియన్ రెడ్ క్రాస్ మహిళా విభాగం నాయకురాలు వడ్డేంపూడి సుజాత. కోసూరి శ్రీదేవి. రాయపాటి సంధ్య. మండవ లావణ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. డా.అంబేద్కర్ జీవితంలో ప్రతి విజయంలోను ఆయన భార్య రమాభాయి త్యాగం ఎంతో ఉందన్నారు. ఆమె తన బిడ్డలు అనారోగ్యంతో చనిపోయినా తన భర్త ఆశయ సాధన కోసం ఒక సమిధగా మారిందని కొనియాడారు.ఆమె త్యాగం భారత చరిత్ర ఉన్నంత వరకు శాశ్వతంగా నిలిచే ఉంటుందని పేర్కొన్నారు. రక్తదానం నిర్వాహకులుగా చిక్కాల కిరణ్ కుమార్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కొండసింగు నాగరాజ్,ఆంజనేయులు, శీలం నవీన్, గోపాల్, అప్పు,అజయ్ సునీల్ .వంశీ సాయి. నాని. అనిల్. విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాజకుమారి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత



**చీరాల, ఫిబ్రవరి7 (శ్రీచక్ర) :**

పేరాల ఆంధ్ర రత్న పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేశారు.శివరాజ కుమారి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు మాట్లాడుతూ...పదోవతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థి నులకు పరీక్షా సామగ్రిని శివరాజ కుమారి ట్రస్ట్ వారి సహకారం తో అంద చేయటం చాలా మంచి పరిణామం అని అన్నారు.మొత్తం 40 పాఠశాలలో 2500 మందికి పరీక్షా సామగ్రి అందజేశారని అన్నారు.ఈ పరీక్షా సామగ్రిని విద్యార్థులకు అందజేయడం వలన విద్యార్థులు పరీక్షకు ప్రిపేర్ అవ్వటమే కాకుండా మంచి ఫలితాలతో ఉన్నతమైన చదువు తో పాటు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పూర్ణ మస్తాన్ రావ్,డిఆర్డిఓ విశ్రాంత శాస్త్ర వేత్త అందే మురళి ప్రసాద్, నారాయణ,రాంజేంద్ర ప్రసాద్,బానుచంద్ర మూర్తి మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు రేవుశ్రీను

● పార్టీ ఆదేశిస్తే టీడీపీ తరపున పోటీకి సిద్ధం

● గొల్లపాలెంలో సీనియర్ ప్రముఖులతో రేవు శ్రీను సమావేశం

**కాజులూరు, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని అలాంటి నాయకుడు రాష్ట్రానికి ఎంతైనా అవసరమని టిడిపి సీనియర్ నేత పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను)పేర్కొన్నారు.ఈమేరకు ఆయన బుధవారం కాజులూరు మండలం గొల్లపాలెంలో టిడిపి సీనియర్ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి ఇంటివద్ద పలువురు రాజకీయ ప్రముఖులతో తెలుగుదేశం పార్టీలో చేరిన తరువాత తొలిసారి సమావేశమయ్యారు.దీంతో ఆయన రాకను తెలుసు కున్న పలువురు పూర్వపు సీనియర్ నాయకులు సైతం ఆయనని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు టీడీపీలో తనవంతు పార్టీకి సేవలందించడం జరిగిందన్నారు.తాను విద్యార్థి దశనుండే రాజకీయ చైతన్యంతో ముందుండేవాడినని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో టీడీపీ తరపున పోటికి తాను సిద్దంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.దీంతో తమ నేత చంద్రబాబు దృష్టిలో తన పేరు పరిశీలలో ఉన్నట్టు శ్రీను ఈసందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.కాపు సామాజిక వర్గానికి ఇస్తే తప్పకుండా తనకు రామచంద్రపురం టిడిపి టిక్కెట్ ఖచ్చితంగా ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.అలాగే తాను ఏపార్టీలో ఉన్నా పార్టీ సభ్యత్వం తీసుకోలేదని, తాను పరిస్థితుల దృష్యా ఆయా నాయకుల ,నిర్ణయంతో వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూ వచ్చానని అంతే తప్పా పదవులు ఆశించి తాను ఎనాడూ పార్టీలో పనిచేయలేదని శ్రీను ఈసందర్భంగా స్పష్టం చేశారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు



దృష్ట్యా తాను మళ్ళీ తెలుగుదేశం పార్టిలో చేరడం జరిగిందని అన్నారు .రాష్ట్రానికి రాజదాని లేని రాష్ట్రంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిందని చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని ఆయనని మళ్ళీ ముఖ్యమంత్రి గా చూడలన్న ధ్యేయంతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని ముఖ్యంగా రహాదారులు అధ్వాన్నంగా తయారయ్యాయని గుర్తు చేసారు. అలాగే అయనకు తెలుగుదేశం పార్టీలో రామచంద్రపురం నియోజకవర్గంలో ఉన్న నాయకులతో ఉన్న పరిచయాలు గుర్తు చేశారు.దీంతో ఇక్కడకు వచ్చిన వారంతా మీరు పార్టీ తరపున టిక్కెట్ తెచ్చుకుంటే తామంతా మీగెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.దీంతో రేవు శ్రీను నాయకత్వం వర్దెల్లాలని ఈసందర్భంగా నినాదాలు సైతం చేసారు. కార్యక్రమంలో చుండ్రు వీర్రాజు చౌదరి,కోట. తాతబ్బాయి, సలాది. సాయిబాబా,తోట కృష్ణ,మురార్జీ,నందికోళ్ళ అన్నవరం ,అంగర. కృష్ణ, చిన్న,అంగర శ్రీనివాస్ గౌడ్,అంగర బాబులు ,రవ్వా భూషణం , హనుమంతరావు, అత్తిలి వెంకటరమణ,పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో గిరిజనేతరుల అక్రమ కట్టడాలు కూల్చరా..?

**చింతూరు, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**



ఏజెన్సీలో గిరిజనేతరులు అక్రమంగా కట్టిన కట్టడాలను కూల్చరా ? అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా.శ్రీను అధికారులను ప్రశ్నించారు.ఎటపాక మండలం లక్ష్మీదేవిపేటలో గిరిజనులు వేసుకున్న గుడిసెలను అధికారులు కూల్చివేయడం పై కుంజా.శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏజెన్సీలో గిరిజనుల హక్కులను అధికారులు కాలరాస్తున్నారని శ్రీను మండిపడ్డారు.చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు అక్రమంగా కట్టడాలు కడుతున్న వాటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఏజెన్సీలో గిరిజనుల అభివృద్ధి,సంక్షేమానికి పాటు పడాల్సిన అధికారులు గిరిజనేతరులకు తొత్తులుగా మారారని ఎద్దేవా చేశారు. అలాగే లక్ష్మీదేవిపేటలో నామమాత్రంగా కూల్చిన పెట్రోల్ బంక్ ని పూర్తిగా కూల్చకపోవడం వెనక పరమార్ధం ఏమిటో అని ప్రశ్నించారు.పెట్రోల్ బంక్ చుట్టూ ఉన్న అక్రమ కట్టడాలు పూర్తిగా కూల్చివేయాలని కుంజా.శ్రీను డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రభుత్వ భూములను తహశీల్దార్లు 1/70 చట్టానికి విరుద్ధంగా అడ్డదారిలో గిరిజనేతరులకు ఇవ్వడం జరిగిందని శ్రీను ఆరోపించారు. 1/70 చట్టానికి విరుద్ధంగా గిరజనేతరులకు ఇచ్చిన పట్టాలను ఆదివాసులకు పంచాలని కుంజా.శ్రీను డిమాండ్ చేసారు.

## మీకోసం మీ ఇంటికి కార్యక్రమంలో వరుపుల సత్య ప్రభ రాజా




● హారతులతో స్వాగతం పలికిన మహిళలు

**ప్రత్తిపాడు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

ప్రత్తిపాడు మండలం,ప్రత్తిపాడు గ్రామం కొత్తపేటలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా మీకోసం– మీఇంటింకి– మీ సత్య ప్రభ రాజా కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా సత్య ప్రభ రాజాకి టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.సత్య ప్రభ రాజా ఇంటిం టికి తిరుగుతూ కర పత్రాలు పంచుతూ కష్టాలు అడిగి తెలుసుకొన్నారు. ఆమె పార్టీ మ్యాని ఫెస్టో లోని అంశాలు ఇంటింటికి ప్రచారం చేసారు.సత్య ప్రభ రాజా కి మహిళలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు దైర్యం గా ఉండాలి, అండగా మేము ఉన్నాము అంటూ ముందుకు వచ్చి సత్య ప్రభ రాజా ని ప్రతీ ఇంటింకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కొమ్ముల కన్న బాబు, యాళ్ల విశ్వేశ్వరరావు, అమరాది వెంకట్రావు, యాళ్ల జగదీశ్, మధినే దొరబాబు,చిలకమర్తి వీరభద్రం, అప్పుకోండి కిషోర్, నాగిశెట్టి ప్రసాదు, రావూరి తాతాజీ, వెలుగుల నాని, అంబటి బుజ్జి,శెట్టిబత్తుల వీరబాబు, రొంగల ఎమున, గోపశెట్టి శ్రీను, పోలిశెట్టి శ్రీను, జెడ్డా రాజేంద్ర, శెట్టిబత్తుల నాని, పల్లా గోపి, మంతిన శ్రీను, ఇళ్ల అప్పారావు, తటవర్తిసుబ్బారావు, లొండా లోవరాజు, వనపర్తి నాగేశ్వరావు, అడ్డాల త్రిమూర్తులు, కొట్టేటి అబ్బులు, బొల్లు చిన్నా మరియు పెద్ద సంఖ్య లో టీడీపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు




**రామచంద్రపురం, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. కె.సి. సత్యలత అద్యక్షతన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రపురం ఆర్టీవో ఆర్. రాజేంద్ర ప్రసాద్ విచ్చేసారు. తొలుత మాట్లాడుతూ రోడ్డు భద్రతా చర్యలు తదితర విషయాలపై వివరించారు. రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రతీఒక్కరు తప్పనిసరిగా రోడ్డు నియము నిబంధనలను పాటించాలని ఈసందర్భంగా తెలిపారు. ముఖ్యంగా యువకులు బైక్ రేస్ లాంటివి చేయకూడదని, అధిక వేగం తో ప్రయాణం చేస్తే ప్రాణాలకు కోల్పోతారని తెలియజేశారు. డ్రింక్ చేసి వాహనాలు నడపటం అత్యంత ప్రమాదకరమని తెలియజేసారు. రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతాయో వీడియోలు వేసి విద్యార్థులకుఈసందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి, డా. శోభారాణీ, డా. సుజాత, సుశీల, డాక్టర్ ఎన్.వి. రమణ, తదితరులు. సంఖ్యలో విద్యార్థులు పాల్లొన్నారు. అనంతరం ఆర్టవో రాజేంద్ర ప్రసాద్ని ఈసందర్భంగా ఘనంగా సత్కరించారు.

## బీసీవై పార్టీపై దాడులు అమానుషం

● రామచంద్రపురం ఇన్‌చార్జీ బర్ల శ్రీనివాస్




**రామచంద్రపురం, ఫిబ్రవరి7(శ్రీచక్ర) :**

భారత చైతన్య యువజన పార్టీ పై దాడులుఅమానుషంమని రామచంద్రపురం బిసివై పార్టీ ఇంచార్జి బర్ల శ్రీనివాస్ ఆరోపించారు. ఈమేరకు బుధవారం రామచంద్రపురంలో ఆయన మాట్లాడుతూపుంగనూరులో తమ పార్టీ కార్యకర్తలు పై జరిగిన దాడి పై స్పందించారు. భారత చైతన్య యోజన పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులకు మెమొంటో కోసం మేము జీఎస్టీ వేబిలుతో కొన్న గిఫ్టులను చట్ట ప్రకారం చేసామన్నారు. మన రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ లేదని,అయినను కొంతమంది అధికారులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మెప్పు కోసం మా పార్టీపై దాడులు చేయడం విచారకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి చేస్తున్న అరాచకాలు అన్ని ఇన్ని కావని ఇటువంటి ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజా నాయకుడు పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ని మీరు మీప్రభుత్వం ఏమీ చేయలేరని శ్రీ నివాస్ అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన మాపై అధికారులతో దాడులు చేయించి భయపెట్టాలని చూడడం అమానుషంమని, మీరు చేసే ప్రతి పనికి భవిష్యత్తులో సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని చట్ట ప్రకారం నడుచుకుంటున్న మా అధ్యక్షులకి మేమంతా అండగా నిలుస్తామని, శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈసందర్భంగా పలువురు కార్యకర్తలతో శ్రీ నివాస్ రామచంద్రపురంలో కార్యక్రమం నిర్వహించారు.

## చదువుతోనే ఏదైనా సాధ్యం

● ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని కోరారు

● తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్, సీఈవో వెంకట్

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) :**



వింజమూరు మండల కేంద్రంలోనీ జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థినిల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మాణం కొరకు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకొని వెళ్ళి ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక %గ్రా% హైస్కూల్ ప్రాంగణమును సందర్శించి, మరుగుదొడ్ల చేపడుతున్న నిర్మాణాన్ని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులు సౌకర్యార్థం కోసం ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఆయన సంభాషించిన యువత చదువుతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని, విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదువుకొనీ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. అంతేకాకుండా స్థానిక పాఠశాల విద్యార్థులు ఆయనకు రోజా పూలు ఇచ్చి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకర్ల ట్రస్ట్ సీఈవో కాకర్ల వెంకట్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసిన కాకర్ల ట్రస్ట్




**ఉదయగిరి/వరికుంటపాడు, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండల పరిధిలోనీ జి. కొండారెడ్డి పల్లి, కొత్తపల్లి గ్రామములలో ఉదయగిరి నియోజక వర్గ టీడీపీ నాయకులు,కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఆధ్వర్యం లో సంజీవని ఆరోగ్య రథం ద్వారా ఉచిత మెగా క్యాంప్ నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు కంటి సమస్యను చూపించుకున్న 23 మందికి పైగా లబ్ధిదారులకు ఉచితంగా కంటి అద్దములు పంపిణీ చేశారు .అలాగే గ్రామస్తులలో కంటి సమస్య వున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ రమణారెడ్డి మరియు తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాకర్ల ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ, చేయూతనిస్తున్న కాకర్ల సురేష్ గొప్ప నాయకుడని ప్రశంసిస్తూ, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ రమణారెడ్డి, నరసారెడ్డి, ఓబుల్ రెడ్డి, రాయవరపు మాలకొండల రావు, ట్రస్ట్ సభ్యులు జల్సా యాదవ్, హరీష్ యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతి నిరాకరణ

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) :**



వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలో మాధవ నగర్ నందు జరుగుతున్న వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు పంచాయతీ మెజారిటీ సభ్యుల తీర్మానం మేరకు అనుమతి నిరాకరించినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసన్న కుమారి తెలిపారు. బుధవారం నాడు పంచాయతీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాధవ్ నగర్ వార్డు సభ్యులు ఈశ్వరమ్మ నీడ స్వచ్చంద సేవా సంస్థకు ప్రభుత్వం వాటర్ ప్లాంట్ కు కేటాయించిన స్థలం గ్రామ ప్రయోజనాలకు అవసరమై ఉన్నందున అక్కడ నిర్మాణం చేపట్టరాదని తెలిపారు. అంతేకాకుండా పలువురు వార్డు సభ్యులు కూడా వాటర్ ప్లాంట్ నిర్మాణం నిలిపివేయాలని సూచించారు. దాంతో సర్పంచ్ ఎం విజయలక్ష్మి ఉపసర్పంచి ఎం మధు రెడ్డి లు మాట్లాడుతూ సభ్యులు అభిప్రాయం మేరకు వాటర్ ప్లాంట్ సదరు స్థలంలో అనుమతి నిరాకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**బియన్ కండ్రిగ, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని బుచ్చినాయుడు కండ్రిగ మండలం నెలవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ అంబూరూ సుబ్రహ్మణ్యం క్రీడా సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లలో విద్యతో పాటు మానసిక ఉల్లాసం కూడా ముఖ్యమే అని అందుకే క్రీడా సామగ్రిని అడిగిన వెంటనే వితరణ చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల్లో ఏ అవసరం ఉన్నా నేను సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.అనంతరం క్రీడా సామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి ఈ టి మాస్టర్ చేతుల మీదుగా విద్యార్థులు కు అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ను మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెలవాయి పంచాయితీ సర్పంచ్ ,స్కూల్ కమిటీ చైర్మన్ ధనంజయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కోరిన వెంటనే స్పందించి విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించిన వరదయ్యపాలెం మండలం అంబూరు గ్రామానికి చెందిన డాక్టర్ అంబురు సుబ్రహ్మణ్యం ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు.





## ఇన్‌చార్జీ హౌసింగ్ డిఈకి ఎస్టీలు అంటే అంత చులకనా ?

● ఎస్టి మహిళా ఎంపీటీసీకి అవమానం



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా మంజూరైన ఎస్టీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు జాప్యంపై హౌసింగ్ కార్యాలయానికి వెళ్లిన ఎస్టీ మహిళ ఎంపీటీసీ సభ్యురాలను హౌసింగ్ ఇన్చార్జి డిఈ అవహేళనగా మాట్లాడి కనీసం కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వకుండా అవమానించినట్లు ఎంపీటీసీ సభ్యురాలు వై భవాని ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ నిర్మాణాలపై కాలనీ వాసులతో కలిసి సమాచారాన్ని తెలుసుకునేందుకు కార్యాలయానికి వచ్చారు. అప్పటికే మండలంలోని జగనన్న లేఅవుట్ల నిర్మాణ కాంట్రాక్టర్లతో డి ఈ సమావేశమై ఉన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు డి ఈ వద్దకు వెళ్లి తనను తాను పరిచయం చేసుకుని ఎస్టీ కాలనీలోని వై శేషమ్మ సరోజినీ రాజమ్మ లకు మంజూరైన ప్రధానమంత్రి ఆవాస యోజన పథక గృహం గురించి మాట్లాడుతుండగా మీ కమ్యూనిటీకి ఇండ్ల నిర్మాణాలపై అవగాహన లేదని మీరు సంఘ బంధంలో సభ్యులుగా లేకపోవడం మిమ్మల్ని సరిగా డబ్బులు కట్టడం లేదని తీసేసి ఉంటారని అవహేళనగా మాట్లాడడం ఆమె ఆవేదనకు గురైంది. ప్రధానమంత్రి ఆవాస యోజన గృహ నిర్మాణాలకు బిల్లులు సక్రమంగా రావడం లేదని అదే జగనన్న ఇళ్ల నిర్మాణాలకు వెంట వెంటనే బిల్లులు వస్తున్నాయన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం జరుగుతుందని అడగ్గా కాంట్రాక్టర్లు ప్రత్యేకంగా వారికి ఏమీ రాదని నిర్మాణంలోనే మిగిలిచుకోవాల్సి ఉందని డి ఈ బహిరంగంగా చెప్పడం ఎంత దారుణంగా ఉందో ఈ అధికారి తీరు లబ్ధిదారులకు న్యాయం చేయాలో లేక కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చడానికి వచ్చాడు తెలియడం లేదని ఎస్టీ వర్గా లబ్ధిదారులు ఆందోళనకు గురయ్యారు. జిల్లా పాలనాధికారి ఇతర ఉన్నతాధికారులు ఇన్చార్జి డి ఈ తీరుపై విచారించి లబ్ధిదారులకు తగు న్యాయం చేయవలసిందిగా వారు కోరుతున్నారు.

## సర్పంచ్ కుల వివక్షతను ప్రోత్సహించవద్దు



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలం లోని కాటేపల్లి పంచాయతీ పరిధిలోని మాధవ నగర్ గ్రామానికి చెందిన యువకులు బుధవారం నాడు కాటేపల్లి రైతు భరోసా కేంద్రంలో పంచాయతీ పాలకవర్గం అత్యవసర సమావేశం జరుగుతుండగా కాలనీవాసులు వెళ్లి తమ గ్రామంలో ఫ్లోరిన్ బాధితులు ఎక్కువగా ఉన్నందున దాతల సహకారంతో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలములో ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్ కు అనుమతి నిరాకరించవద్దంటూ ప్రాధేయపడ్డారు. ప్రస్తుత అత్యవసర సమావేశం మాదిగలు ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని ఉద్దేశంతోనే మెజారిటీ వార్డు సభ్యులు ఉన్నారనే ధీమాతో కుల వివక్షత చూపుతూ ఈ సమావేశాన్ని నిర్వహించి పంచాయతీ అనుమతిని ఇవ్వకుండా వారికి అనుకూలంగా తీర్మానించుకోవడం సరైయింది కాదని చేతులెత్తి నమస్కరిస్తున్నామని తెలిపారు. తమ వెంట ఏ రాజకీయ పార్టీ నేతలు లేరని దయవుంచి తాము మనుషులమేనని కుల వివక్ష చూపకుండా అనుమతి ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.

## శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**కోట, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

కోట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీలక్ష్మి గణపతి ఆలయ ప్రాంగణంలో నెలకొల్పి ఉన్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు అయ్యప్ప స్వామికి కోట,విద్యానగర్ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్త బృందం సభ్యులు బుధవారం ఉదయం అయ్యప్ప స్వామికి పలు రకాల అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తి బృందం సభ్యులు మాట్లాడుతూ ప్రతి బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు,సాయంత్రం7 గంటల నుండి 8 గంటల వరకు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ ఈభజన కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## అప్పులబాధ తాళ లేక పులివర్తి, శ్రీను మృతి

● టీడీపీ నాయుకులు సానుభూతి




**ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 8 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలం లోని గొట్టి గుండాల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త పులివర్తి శీను అనే రైతు గత మూడు సంవత్సరములుగా మినుము పంట వేస్తూ నష్టాలు చవి చూస్తూ ఈ సంవత్సరం మినుము, వరి మరియు మిరప పంట వేసి అధిక నష్టాలు రావడంతో గత మూడు రోజుల క్రితం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడం జరిగింది. హుటాహుటిన నెల్లూరులోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ బుధవారం నాడు మరణించారు. మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు కలరు. (ఒక పాప, ఒక బాబు) ఈ కుటుంబనికి ఆర్థికంగా ఏమి లేదు కనుక,తక్షణమే ప్రభుత్వం పులివర్తి శ్రీను కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిచవలసిందిగా, టీడీపీ జిల్లా అధికారి ప్రతినిధి యరవ కృష్ణయ్య డిమాండ్ చేశారు. అలాగే మృతునీకి టీడీపీ సభ్యత్వం కూడా కలిగి ఉన్నాడు. పార్టీ ఇంచార్జి బొల్లినేని. రామారావు దృష్టికి తీసుకుపోగా అయన స్పందించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని అయన తెలియజేశారు.అలాగే తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి కుటుంబానికి అండగా నిలవాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల బీసీ సెల్ అధ్యక్షులు రామ్మోహన్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉందాం : తహసీల్దార్

**బాలాయపల్లి, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

రెవిన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కారం మార్గం చేసేందుకు బాధ్యతగా ఉండాలని తాహసిల్దార్ కే. పుల్లారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, సచివాలయం సర్వేర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలో భూ సమస్యలు ఉంటే సచివాలయం సర్వేర్లు వెంటనే స్పందించి పరిష్కార మార్గం చేపట్టేందుకు వెనకాడక కూడదని హెచ్చరించారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతేకాకుండా వీఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. వీఆర్వోలు పనితీరుపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత డిప్యూటీ తాసిల్దార్ పై ఉందని తెలిపారు. ఏ ఏ గ్రామానికి ఏ ఏ పనులు మీద ఎవరు వెళుతున్నారు వెంటనే మినిట్ బుక్ లో రాసి వెళ్లాలని తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలను అతిక్రమిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణ వి ఆర్ ఓ లు జై శంకర్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.



## బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్‌గా కె.పుల్లారావు



**బాలాయపల్లి, ఫిబ్రవరి7 (శ్రీచక్ర) :**

ఎన్నికలు నేపథ్యంలో ఇన్ చార్జీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీనివాసులు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు బదిలీ చేయడంతో నరసరావుపేట నుంచి తహసిల్దారుగా కె. పుల్లా రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం ప్రజలకు సేవలు అందించేందుకు ముందుంటా మన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారా మార్గం పనిచడం జరుగుతుందన్నారు.అనంతరం కేక్ కట్ చేసి సిద్ధంగా ఆహ్వానించారు.ఆయన వెంట డిప్యూటీ తహసీల్దారు,అర్ఐ పూర్ణ,విఅర్ఓలు శ్రీనివాసులు రెడ్డి,కృష్ణయ్య,రాజేంద్ర,పెంచలయ్య. సచివాలయం సర్వేయర్లు ఎమ్. పెంచలరాజా, ఎమ్ అశోక్, టి.రాజశేఖర్,ఎ. అఖిలేష్, పి వి. దిలీప్ కుమార్, సిహెచ్. పురుషోత్తం,డి. ప్రసాద్, డి. వెంకన్న బాబు,ఎమ్.కవిత,ఎమ్. కళావతి,ఉమా మహేశ్వరీ లు శాలువాతో సత్కరించి, బొకే అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బర్గర్లు ఆరోగ్యానికి చాలా మంచిదట?

ఈ రోజుల్లో యువత ఇంట్లో ఫుడ్ కంటే ఎక్కువగా బయట ఫుడ్ ని ఇష్టపడుతూ ఉంటారు. ముఖ్యంగా పిజ్జాలు,బర్గర్లు, ఫ్రెంచ్ ఫ్రైస్ లు చిప్స్, కబాబ్, పానీ పూరి వంటి ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్ , ప్రాసెసింగ్ ఐటమ్స్ ని ఎక్కువగా ఇష్టపడి తింటూ ఉంటారు.ఈ తరం యువతకు వీటి పేర్లు చెప్పగానే నోట్లో నీరు ఊరుతూ ఉంటాయి. చిన్న పిల్లలు కూడా వీటిని ఏంటి ఇష్టంగా ఆరగించేస్తారు. పిజ్జాలు భర్గర్ లు వంటివి ఎక్కువగా తినవద్దని ఇంట్లో తల్లిదండ్రులు అలాగే వైద్యులు సూచిస్తూ ఉంటారు. అయితే చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఈ పిజ్జాలు బర్గర్లు తినడమే అంటున్నారు కొందరు నిపుణులు.. అదెలాగో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ప్రాసెస్ చేసిన మాంసం, బేకన్, సాసేజ్, సలామీ వంటివి తినడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, టైప్ 2 దయాబెటిస్ తో ముడి పడి ఉన్నాయని వెల్లడించాయి. జంక్ ఫుడ్ అతిగా తినడం వల్ల ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపాయి. ఎవరైతే పండ్లు, మాంసాహారం, చేపలు, గింజలు, చిక్కుళ్ళు, బీన్స్ వంటి ఆహారం తీసుకుంటారో వాళ్ళు ఆరోగ్యంగా ఉంటారు. అంతే కాదు చిన్న వయసులో చనిపోయే అవకాశం కూడా తక్కువ. ఎందుకంటే వీటిలో శరీరానికి కావాల్సిన పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా లభిస్తాయి. అనారోగ్యాలు దరి చేరకుండా కాపాడతాయి. రోజుకి 85 గ్రాముల రెడ్ మీట్ తినడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని చేయదని తాజా అధ్యయనం వెల్లడిస్తోంది.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# పుచ్చకాయ సాగులో సస్యరక్షణ



**బాలాయపల్లి, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

పచ్చ సాగు చేస్తున్న రైతులు అప్రమత్తం అవసర మని ఉద్యాన అధికారి ఆనంద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలో సాగు పంటను పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తీగ జాతి పంటలు లో అతి ప్రధానమైనది పుచ్చకాయ సాగు. ప్రస్తుతము రాష్ట్రవ్యాప్తంగా పుచ్చ పంట సాగు జరుగుతోంది, కావున ఆయన మండలం లోని పుచ్చ పంటను సందర్శించి కొన్ని మెల కువలు సూచించారు వాతావరణంలో ఉష్ణోగ్రత 20 డిగ్రీలు నుండి 30 డిగ్రీలు మధ్య ఉన్నప్పుడు దిగుబడి బాగుంటుంది. గింజలు నాటుకునే సమయంలో వాతావరణంలో ఉష్ణోగ్రత 15 డిగ్రీల కంటే తక్కువగా ఉంటే గింజలు ఎక్కువ స్థాయిలో మొలకెత్తడానికి అవకాశం ఉంటుంది. గుండ్రటి ఆకారంలో పొడవు ఆకారంలో లభ్యమవుతాయి. ఒక్క కాయ 2 నుండి 5 కేజీల బరువు వరకు ఉంటాయి. వేసవి కాలం వచ్చిందంటే ప్రతి మార్కె ట్ లో రైతుబజార్లలో విరివిగా కనిపిస్తాయి. ఉష్ణ తాపంతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజలకు అందు బాటులో ఉంటుందన్నారు.సాగు విస్తీర్ణం రోజు రోజుకు పెరుగుతుందన్నారు.వేసవికాలంలో దీని ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది గాలిలో తేమశాతం ఎక్కువగా ఉన్నా ప్రాంతాలలో సాగు అనుకూలంగా ఉంటుంది. వాతావరణంలో ఉష్ణోగ్రత 20 డిగ్రీలు నుండి 30 డిగ్రీలు మధ్య ఉన్నప్పుడు దిగుబడి బాగుంటుంది. గింజలు నాటుకునే సమయంలో వాతావరణంలో ఉష్ణోగ్రత 15 డిగ్రీల కంటే తక్కువగా ఉంటే గింజలు ఎక్కువ స్థాయిలో మొలకెత్తడానికి అవకాశం ఉంటుంది. పుచ్చకాయ కు వేసవికాలంలో చాలావరకూ డిమాండ్ ఉంటుంది. సరైన యాజమాన్య పద్దతుల్లో పుచ్చసాగు చేపడితే దిగుబడులను సాధించి మంచి లాభాలను పొందవచ్చు. పుచ్చకాయ సాగు ఆర్క మాణిక్, ఆర్కా జ్యోతి, షుగర్ బేబీ, దుర్గాపూర్, కేసర్, అసహిమామట వంటి రకాలు సాగుకు అనుకూలంగా ఉంటాయి. సంకరజాతి రకాలైనటువంటి ఎన్.ఎస్ 295, అపూర్వ మధుబాల, వసుధ, కృష్ణ, సుప్రీత్, ఐశ్వర్య, మొదలైన పెద్ద రకాలను మరియు కిరణ్, అరుణ్, మాక్స్, రాజా, షుగర్ క్విన్, కిరణ్, సుమన్, బ్లాక్ మ్యాజిడ్, ఎన్.ఎస్ 20,ఎన్.ఎస్ 34 మొదలైన సంకరజాతి చిన్న రకాలను రైతులు వారి వారి ప్రాంతాలకు అనుకూలంగా విత్తనాలను ఎంచుకొని సాగు చేపట్టవచ్చు. ఎకరం పొలంలో పుచ్చ కాయను సాగు చేయడానికి 400 గ్రాముల నుండి 500 గ్రాముల విత్తనం సరిపోతుంది.

**పుచ్చలో చీడపీడల నివారణ.రసంపిల్చేపురుగు :** పంటలో రసం పీల్చే పురుగులు ఆశించిన అప్పుడు తీగల ఆకుల అడుగుభాగాన చేరి తల్లి పురుగులు మరియు పిల్ల పురుగులు రసం పీల్చడం వల్ల ఆకులు ముడుచుకుపోతాయి. రసం పీల్చే పురుగుల ఉద్భతి ఎక్కువగా ఉన్నప్పుడు తీగల చివర లేత ఆకులు కుచ్చులు కుచ్చులుగా ముడుచుకుం టాయి. నివారణ గాను ఫిప్ రోనిల్ 5%ఎస్.సి మందును లీటర్ నీటికి 4 మిల్లీ లీటర్ల చొప్పున కలుపుకుని పిచికారి చేసుకోవాలి లేదా డిఫెంథియురాన్ 50%డబ్ల్యూపీ లీటర్ నీటికీ 2.5 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేసుకొని ఈ రసం పీల్చే పురుగులను నివారించవచ్చు.బూజు తెగులు : జనవరి నెలలో మంచుతో కూడిన వాతావరణం ఉన్నప్పుడు చలి ఎక్కువగా ఉన్నప్పుడు తీగల కాండంపై తెల్లటి బూజు లాంటి పదార్థం ఏర్పడి తర్వాత అది నలుపు రంగు మచ్చల మారి తీగ కుళ్ళిపోతుంది నివారణ గాను అజోక్సిస్ట్రోబిన్ 23%ఎస్.సి లీటర్ నీటికి 1 మిల్లీ లీటర్ చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలి లేదా జిరామ్ 27%ఎస్.సి లీటర్ నీటికి 4 మిల్లీ లీటర్ల చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలి.కాయకుళ్ళు తెగులు : కాయలు సరైన పక్వానికి రాకముందు కాయలపై మచ్చలు ఏర్పడి కుళ్ళిపోవడం జరుగుతుంది. కుళ్ళిన కాయలను గమనించినట్లయితే ఎదుగుదల లేకుండా లోపల కండ భాగం కుళ్ళి వాసన కలిగి ఉంటుంది. నివారించడానికి ట్రిఫ్లోక్సిస్ట్రోబిన్25%డబ్ల్యూజీ లీటరు నీటికి ఒక గ్రామ చొప్పున కలుపుకొని పిచికారి చేసుకో రైతులు తప్పకుండ సూచించబడిన మందులను క్రమ పద్దతిలో వాడుకొని నాణ్యమైన పండ్లను ఉత్పత్తి చేయవలసిందిగా కోరారుఇతర సలహాలు సూచనలకు దగ్గరలో వున్న ఆర్ బి కే లను, 7995009767 సంప్రదించవలసిందిగా కోరడమైనది.

## నులిపురుగులు దినోత్సవం విజయవంతం చేయాలి



**బాలాయపల్లి, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది నులిపురుగుల దినోత్సవం బాధ్యతగా నిర్వహించాలని ఎం పి డి ఓ ఏ అరుణ పేర్కొన్నా రు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నులిపురుగుల దినోత్సవం పై వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9వ తేది జరుగుతున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేయాలన్నారు. నులిపురుగులు మందులు వేసే ముందు వైద్య సిబ్బంది ఆ యా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. భోజనం చేసిన తర్వాత నులిపురుగులు మాత్రలు వేసుకోవాలని తెలియజేయాలన్నారు. ఆశ వర్కర్లు సంబంధిత పాఠశాలల వద్ద నులిపురుగులు మాత్రలు దగ్గర ఉండి వేయడం జరగాలన్నారు. ఏమైనా సైడ్ ఎఫెక్ట్ వస్తే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. బాధ్యతగా పనిచేసే విజయవంతం చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం జాతీయ నులిపురుగుల దినోత్సవం వాల్ పోస్టర్ విడుదల చేశారు.వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్త బాగోగులు చూడడానికి ముందుకొచ్చిన కోడలు

**పత్రిక కథనాలతో కదిలిన అధికార యంత్రాంగం**



**సత్యవేడు, ఫిబ్రవరి 07(శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ మధనంబేడులో మానవతా విలువలు మంట కలిసిన వేళ, కన్న కూతురే వృద్ధురాలైన తన తల్లిని చూడకుండా వీధిలో పడేసిందంటూ బుధవారం పలు పత్రికల్లో వార్త కథనాలు ప్రచురితమయ్యాయి.ఈ వార్త కథనంపై అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్సై వీరాంజనేయులు మదనంబేడు పంచాయతీ చావిడలో బిక్కుబిక్కుమంటున్న వృద్ధురాలు సరోజమ్మ కుమార్తె సంతానంను ఆమె కుమారుని పిలిపించుకొని దీనిపై ఆరా తీశారు.పోలీసులను పంపి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది.అదే సమయంలో సంబంధిత పంచాయతీ సెక్రెటరీ మాధవి,వీఆర్వో చంద్రశేఖర్, మహిళా పోలీసు దుర్గ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భానుప్రకాష్,వెల్ఫేర్ అసిస్టెంట్ కిరణ్ తేజ తదితరులు పంచాయతీ చావిడలో ఉన్న వృద్ధురాలు సరోజమ్మ పరిస్థితి గమనించి ఆహారం అందించారు.ఈ క్రమంలోనే అధికార బృందం దీనిపై బంధువులను గ్రామస్తులను విచారించారు.అయితే వృద్ధురాలు సరోజమ్మను సొంత ఊరికి తీసుకెళ్లి బాగోగులను చూడడానికి కుమార్తె సంతానం విము కథ వ్యక్తం చేసింది.దీంతో గ్రామ సర్పంచ్ శివరంజని వెంకటేష్ రంగ ప్రవేశం చేసి సరోజమ్మ కోడలతో మాట్లాడడం జరిగింది.ఈ క్రమంలోనే అత్త సరోజమ్మ బాగోగులను చూడడానికి కోడలు జానకి సమ్మతించడంతో ఎట్టకాలకు కథ సుఖాంతమైంది.ఒకవేళ కోడలు చూడలేని పక్షంలో అనాధ ఆశ్రమలకు తరలిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

## పోలింగ్ బూత్‌లు పరిశీలన

**కోట, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**



మండల పరిధిలోని కోట బాలికల హై స్కూల్, తిమ్మనాయుడు పాలెం, వెంకన్నపాలెం, తిన్నెలపూడి, లక్ష్మక్క కండ్రిగ,తదితర పలు గ్రామాల్లోని పోలింగ్ బూత్ లను కోట తాహసిల్దార్ డి.నాగరాజరావు బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు.అదేవిధంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో వసంతలు సౌకర్యవంతంగా ఉన్నాయా లేవా అని స్థానిక ఉపాధ్యాయులను ఆరా తీశారు.అనంతరం తాసిల్దార్ బి నాగరాజు మాట్లాడుతూ రామన్న ఎన్నికలకు పోలింగ్ బూత్లను సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలిస్తున్నామని అన్నారు.అన్ని పోలింగ్ బూత్ లలో సౌకర్యవంతమైన వసతులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ మల్లికార్జునరావు, ఆర్ ఐ.ప్రశాంత్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వెంకటగిరి ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించాలి



**బాలాయపల్లి, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీలకు కేటాయించాలని బాలాయపల్లి మండల కేంద్రంలో బీసీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వెంకటగిరి నియోజకవర్గానికి బీసీలలో ఎంతో ప్రాధాన్యత ఉన్నా కొత్తగా.ఒక్కసారి కూడా బీసీ అభ్యర్థి ఎమ్మెల్యే అవలేదన్నారు. కొత్తగా ఏర్పడ్డ తిరుపతి జిల్లాలో అయినా బీసీలకు అవకాశం ఇస్తారని ఆశపడ్డాం కానీ చాలా ద్రోహం చేశాయి పార్టీలు... ఇప్పటికీ అవకాశం ఉన్నందున జిల్లాకి ఒక స్థానమైనా బీసీలకు కేటాయించాలని బీసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.... ప్రధా నంగా తెలుగుదేశం పార్టీ నుండి బీసీ అభ్యర్థి మస్తాన్ యాదవ్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ... ప్రజల మనసు గెలుచుకున్న నాయకు డిగా ఎదిగారు నియోజకవర్గంలో అలాంటి వారికి అవకాశం ఇస్తే గెలుపు ఖాయం అంటున్నారు బీసీ నాయకులు... ఈ కార్యక్రమంలో... మనవరపు వెంకటరత్నం..మారెళ్ళ వెంకటాద్రి.. గెరిటి చెంచయ్య యాదవ్.. చెంచు కిష్టయ్య..సత్తల గిరి ప్రసాద్.. పొట్టా పెంచలయ్య.. బోలి గర్ల పెంచలయ్య..నల్లి బోయిన శ్రీనివాసులు.. ఇంకా మరికొందరు బిసి నాయకులు పాల్గొన్నారు.

## దగ్గు సమస్య ఎక్కువగా వేధిస్తోందా..

మనలో చాలామందిని వేధించే ఆరోగ్య సమస్యలలో దగ్గు సమస్య కూడా ఒకటి. ఈ సమస్య చిన్న సమస్యలా అనిపించినా దగ్గు సమస్య ఇబ్బంది పెట్టే అవకాశం అయితే ఉంటుంది.టాబ్లెట్లు వాడినా దగ్గు తగ్గకపోతే మాత్రం వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలి. నీళ్ళలో తులసి ఆకులు వేసి మరిగించి చల్లారిన నీటిని తాగడం ద్వారా పొడి దగ్గు సమస్యకు సులువుగా చెక్ పెట్టవచ్చు. పాలలో మిరియాల పొడి వేసి తాగడం ద్వారా కూడా ఈ సమస్య దూరమవుతుందని చెప్పవచ్చు.తులసి ఆకులను నేరుగా తీసుకున్నా దగ్గు సమస్య దూరమయ్యే అవకాశం అయితే ఉంటుంది. తమలపాకులు నమలడం ద్వారా కూడా పొడి దగ్గు సమస్య దూరం అవుతుంది. కరక్కాయ పొడి తీసుకోవడం ద్వారా ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. అల్లం టీ తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చేకూరే అవకాశం అయితే ఉంటుంది. నిమ్మరసం, తేనె, పసుపు కలిపిన మిశ్రమం తీసుకోవడం ద్వారా కూడా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పవచ్చు. సొంఠి పొడిలో తేనె కలిపి తీసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుందనే సంగతి తెలిసిందే. దగ్గు సమస్య వేధిస్తే రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడాల్సి ఉంది. ఎత్తు ఎక్కువగా ఉన్న దిండు తీసుకోవడం ద్వారా కూడా తలనొప్పి సమస్య దూరమయ్యే అవకాశాలు అయితే ఉంటాయి. దగ్గు సమస్యను వేగంగా తగ్గించుకోవడానికి ప్రాధాన్యత ఇస్తే మంచిదని చెప్పవచ్చు. తేనె తీసుకోవడం వల్ల పొడి దగ్గు సమస్య దూరమయ్యే అవకాశం ఉంటుంది. ఆపిల్ సైడర్ వెనిగర్ తీసుకోవడం ద్వారా కూడా దగ్గు సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఆవిరి పట్టుకోవడం ద్వారా కూడా దగ్గు సమస్య దూరమయ్యే ఛాన్స్ అయితే ఉంటుంది. ఉప్పునీటితో పుక్కిలించడం ద్వారా దగ్గు దూరమ వుతుంది. అల్లం తీసుకోవడం ద్వారా దగ్గు సమస్యకు చెక్ పెట్టే ఛాన్స్ అయితే ఉంటుంది.

## టీడీపీ లోకి భారీ చేరికలు

- **పేటేటి బ్రదర్స్ ఆధ్వర్యంలో 300 కుటుంబాలు టీడీపీలోకి**

**గూడూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**



గూడూరు పట్టణం రాణిపేట, బొగ్గుల దిబ్బ ప్రాంతాల నుండి పెటేటి శ్రీనివాసులు, ప్రకాష్ ఆధ్వర్యంలో 300 కుటుంబాలను పట్టణ ముఖ్య నాయకుల అధ్యక్షతన పార్టీ కండువా కప్పి పార్టీ లోకి గూడూరు మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆహ్వానించారు. సారంగం సుధీర్,పామూరు దుర్గారావు,మైనంపాటి సాంబమ్మ, కుంచాల వెంకయ్య, కొల్లూరి అశోక్ బాబు, చల్లా శ్రీనివాసులు, పామూరు ప్రసాద్,బొమ్మిశెట్టి వినోద్,పోతురాజు సాయి,పేరుబోయిన రమేష్,మునిరత్నం,మల్లి బాబు, సాయి తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు పులిమిశ్రీనివాసరావు, బిల్లు చెంచురామయ్య, న్.నరసింహులు, వాటంభేటీ శివకుమార్, ఇశ్రాయేలు కుమార్,రవీంద్ర రెడ్డి,ఔరంగ్ బాషా,మహిళలు గుండాల లీలావతి,మట్టం శ్రావణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ ముస్లింల పక్షపాతి, ఏడు అసెంబ్లీ స్థానాలు మైనారిటీలకు

- **మళ్లీ జగనన్నను సీఎం చేస్తాం,మైనారిటీలు 90 శాతం వైసీపీ వైపే**
- **వైసీపీ మైనారిటీ సెల్ నాయకుల వెల్లడి**




**గూడూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల పక్షపాతి అని మరోసారి రుజువైందని వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి.మగ్ధూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలోని ఏడు నియోజకవర్గాలలో ముస్లింలకు వైసీపీ అభ్యర్థులుగా అవకాశం కల్పించడం శుభ పరిణామమన్నారు. రాష్ట్రంలోని మైనారిటీలు 90 శాతం వైసీపీ వెంటే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుంటామన్నారు. అలాగే గూడూరు నియోజకవర్గంలోను అత్యధిక మెజారిటీతో మేరిగ మురళీధర్ ను గెలిపించుకుంటామన్నారు. వైసీపీ నాయకులు షేక్. కాలేషా, జీ. జలీల్ లు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా భావించి అన్ని వర్గాల ప్రజలకు సంక్షే ఫలాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు. నెల్లూరు సిటీ అభ్యర్థిగా మహమ్మద్ ఖలీల్ అహ్మద్ కు కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో మైనారిటీలకు కేటాయించిన ఏడు స్థానాలలోనూ భారీ మెజారిటీతో వైసీపీ గెలవనుందని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు మగ్ధూమ్,అల్తాఫ్, కాలేషా, జలీల్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# తాము పార్టీలో లేకుంటే సర్వేల్లో తన తండ్రి పేరు ఎలా వచ్చింది

**టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి**

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

తనకు టికెట్ కేటాయించినట్లు వచ్చిన వార్తల్లో తన ప్రమేయం ఎంత మాత్రం లేదని టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని వారి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బ్రేకింగ్ న్యూస్ పేరుతో తనకు టికెట్ కేటాయించినట్లు వచ్చిన వార్తల్లో ప్రమేయం నయాపైసా కూడా లేదన్నారు. పూర్తి వివరాలు తెలుసుకోకుండా లింగారెడ్డి ప్రెస్ మీట్ లో అవాకులు చవాకులు పేలడం సరి కాదన్నారు. పార్టీ ప్రయోజనాల కోసం తాము అంకితమై ఉన్నామని వివరించారు. నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఎప్పుడూ తన తండ్రి వరదరాజుల రెడ్డి అధికారం కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని కొట్టి పారేశారు. రానున్న రోజుల్లో టీడీపీ పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. కొందరు సర్వే నిర్వహించి ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేరు సూచించారన్నారు. గతంలో కూడా తన తండ్రి నాయకత్వం గుర్తించి పార్టీలు టికెట్ ఖరారు చేశారని, ప్రజలు ఆయనకు మద్దతుగా నిలిచి పార్టీలకు అతీతంగా గెలిపించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వునికి ఆంధ్రప్రదేశ్ లో లేనందున తన తండ్రి పార్టీ మారినట్లు తెలిపారు. గతంలో కొందరు తన తండ్రిని వైసీపీ లోకి కూడా ఆహ్వానించారని, కానీ సున్నితంగా తిరస్కరించారని, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర ఆంధ్రప్రదేశ్ లోకి అడుగిడిన సందర్భంగా వరద ఆయనను జాతి సమైక్యత కోసం కలిసినట్లు తెలిపారు. తాము పూర్తి సెక్యులరిస్ట్ అని, టీడీపీ పార్టీ ప్రయోజనాల దృష్ట్యా బిజెపి తో పొత్తుల ఒప్పందం చేసుకున్న తమ భావజాలాన్ని పక్కన పెట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, తలారి పుల్లయ్య, వద్ది బాలుడు, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సోములవారిపల్లె, స్థానికులే అధికంగా తమ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేశాం

● **మాజీ కౌన్సిలర్ సీతారామరెడ్డి**





**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

తన కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజలంతా స్వచ్ఛందంగా వచ్చిన వారేనని మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వసంతపేటలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం వసంతపేటలోని తమ కార్యాలయం ప్రారంభోత్సవానికి దాదాపు 2000 మంది ప్రజలు స్వచ్ఛందంగా వచ్చిన వారేనని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి స్థానికులు ఎవరూ రాలేదని ఎంపిపి, కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి మాట్లాడటం సరికాదని, కేవలం ఎంపిపి ఇంటి సమీపం నుండే అధికంగా వచ్చారన్నారు. అభివృద్ధి గురించి వారికి అవగాహన లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు లో జరిగే బ్రిడ్జ్, మార్కెట్, బస్టాండ్ ఇంతవరకు పూర్తి కాలేదని, మున్సిపల్ పార్క్ విషయములో నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. రామేశ్వరం నుండి విజయకుమార్ సర్కిల్ వరకు డివైడర్ల ఏర్పాటు అసౌకర్యంగా మారిందన్నారు. పాలకేటంద్రం ప్రారంభిస్తేనో, ఫ్యాక్టరీలు వస్తేనో అభివృద్ధి అంటారని తెలిపారు. శ్రీనివాసులరెడ్డి ని విమర్శించే స్థాయి ఎంపిపి శేఖర్ యాదవ్ కు లేదన్నారు. ప్రజా సమస్యలపై బాక్సులు ఏర్పాటు చేస్తే తనపైనే ఫిర్యాదులు వస్తాయని తెలిపారని, తన పై వస్తే వారికి బాధ ఏమిటన్నారు. ఈ కార్యక్రమంలో సోములవారిపల్లె మాజీ వార్డు మెంబర్ పూల ఖాజా, నాయకులు ఈశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎవరు ఆపదలో ఉన్నా ఆదుకుంటం


● **దాన కర్ణుడు ముక్కారూపానందరెడ్డి, తనయుడు సాయి వికాస్ రెడ్డి**



**రైల్వే కోడూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

రైల్వే కోడూరు నియోజకవర్గంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న ముక్కా రూపానంద రెడ్డి మొదటినుంచి నియోజకవర్గం అభివృద్ధికి మరియు పేదల సంక్షేమానికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆదుకోవడంలో ముందు ఉంటూ ఆయన మంచితనం చాటుకుంటున్నారు.ఎక్కడ ఎక్కడ, ఎవరు ఆపదలో ఉన్నా వెంటనే స్పందించే మొదటి వ్యక్తి ముక్కా రూపానంద రెడ్డి. ఈరోజు ఆయన తిరిగి మరొకసారి అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి చేయూతనిచ్చారు. రైల్వే కోడూర్ అంబేద్కర్ నగర్ కు చెందిన పులివెల శ్రీనివాసులు గత కొద్దిరోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యం పాలయ్యాడు.ఊపిరితిత్తుల్లో నెమ్ము చేరడంతో తీవ్రమైన స్వస్థతకు గురి అయిన శ్రీనివాసులు.. చికిత్స నిమిత్తం డబ్బులు సర్దుబాటు కాక ఎంతో ఇబ్బందికి గురి అవుతున్నాడు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని.. ట్రీట్మెంట్ కోసం వాళ్లు ఎదుర్కొంటున్న బాధలను గ్రహించి ముక్కా రూపానంద రెడ్డి గారి సూచన మేరకు తమ ఫౌండేషన్ తరపున వెంటనే స్పందించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి పులివెల శ్రీనివాసుల కు చికిత్స నిమిత్తం 30,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలోపులివేల నాగభూషణం ,పులివేల సుబ్బరాయడు, పులివేల రామకృష్ణ, రమణ, నాగేంద్ర, సావిత్రమ్మ, బుజ్జమ్మ, నారపరెడ్డి, రాజరెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్కా వారి పల్లి సర్పంచ్, ఆరవ శ్రీధర్, సాలవ రమణ రాజు ,స్థానికలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కార్యాలయం ఎదుట బస్సు షెల్టర్ ఎక్కడ






**రైల్వే కోడూర్, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా కార్యాలయం ఎదుట బస్ షెల్టర్ లేకున్నా ఉండడం గమనార్హం. రాయచోటి జిల్లా కార్యాలయం ఎదుట బస్ షెల్టర్ లేకపోవడం వలన ప్రయాణికులు అక్కడకు వస్తున్నటువంటి కార్యాలయం సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు ఎండలోనే ఒగిరించుతున్నారు, కార్యాలయం సిబ్బందికి దిక్కు లేదని వచ్చిపోయే ప్రయాణికులు సంగతి ఇంకేంటి అని ప్రశ్నిస్తున్న స్థానికులు విశ్లేషకులు. అక్కడ రాయచోటి లోని కలెక్టర్ ఆఫీస్ ప్రారంభించి దాదాపుగా మూడు సంవత్సరాలు కావస్తుంది కానీ ఇప్పటివరకు జిల్లా కార్యాలయం ఎదుట బస్సు షెల్టర్ లేకపోవడం ఏంటి అని స్థానికులు విశ్లేషకులు వాపోతున్నారు. వచ్చే పోయే వాళ్లకే నీడన అందించిన వారు ప్రజలు సమస్యలను ఏమి పరిష్కరిస్తారు. జిల్లా కార్యాలయానికి ఎస్పీ కార్యాలయానికి ఏదో ఒక సమస్య పైన ప్రతిరోజు వందలాదిమంది వచ్చి వెళ్తూనే ఉంటారు కానీ ఇప్పుడే ఎండలు మండుతున్నాయి ఇక ముందు ముందు ఏ విధముగా ఉంటుందని ప్రజలు ఎక్కడ తలదాచుకోవాలో తెలియక నానా ఇబ్బందులు పడుతున్నటువంటి, ఇకనైనా వచ్చే పోయే ప్రజలకు గాని అక్కడ కార్యాలయాల్లో పనిచేస్తున్నటువంటి సిబ్బందికి గాని సౌకర్యాలను కల్పించాలని నీడను అందించాలని స్థానికులు విశ్లేషకులు కోరుకుంటున్నారు ముందు ఉన్నటువంటి కలెక్టర్ ఇలాంటి విషయాలు పైన చద్దచూపలేదని అక్కడక్కడ వార్తలు వస్తున్నాయి ఇప్పుడు ఉన్నటువంటి కలెక్టర్ అయినా చొరవ చేసుకొని ప్రజలకి మేలు చేకూరుస్తారని స్థానికులు విశ్లేషకులు కోరుకుంటున్నారు.

# తనపై నమ్మకంతో అధిష్టానం తనకు మళ్లీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించింది

● **ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 7 (శ్రీచక్ర) :**

మరోసారి ప్రొద్దుటూరు వైసీపీ అభ్యర్థి తానే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ప్రొద్దుటూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని అందరూ కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట జయ లింగారెడ్డి ఇంటి వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పార్టీ పెద్దలు తన పేరు ప్రకటించారని, ఈనెల 15వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని ఈ సందర్భంలో రామేశ్వరం రామలింగేశ్వర స్వామి ఆలయం, మెయిన్ బజార్ లోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయాలలో పూజలు నిర్వహించి ప్రారంభిస్తామని వివరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కౌన్సిలర్లను డబ్బులతో మభ్య పెట్టే ప్రయత్నం చేశారని, అయితే ఎవరు కూడా తెలుగుదేశం పార్టీ వైపు వెళ్లే ప్రయత్నం చేయలేదని, వారందరికీ పార్టీ పట్ల, తన పట్ల ఉన్న విధేయత ప్రేమనే కారణమని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు మొదటిసారిగా విజ్ఞప్తి మాత్రమే చేస్తున్నానని, రెండవసారి ఇలాంటి ప్రయత్నాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, తెలుగుదేశం పార్టీ నాయకులు తమ పార్టీ కౌన్సిలర్లను డబ్బుతో మభ్యపెట్టే ప్రయత్నం చేయడాన్ని ఎన్నికల కమిషన్ కప, జిల్లా ఎస్పీకి, స్థానిక డిఎస్పీకి ఫిర్యాదు చేస్తానని వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు పథకాల లబ్ధి అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేశారని, ప్రజలు ఏకపక్షంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీర్పు ఇస్తారని ఆశిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వాలంటే 30 కోట్లు చూపించాలని, ప్రజలకు ఓటుకు మూడు వేలు ఇచ్చి ఓటు వేయమని అడుగుతారే తప్ప ప్రజలకు సేవ చేసామని ఓటు అడిగే ధైర్యం తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదన్నారు. పార్టీ టికెట్ కేవలం అభ్యర్థి పై అధిష్టానానికి వుండే నమ్మకం, విధేయతపై ఆధారపడి ఉంటాయన్నారు. రాజకీయాలంటే పదవీ కాంక్ష మాత్రమే కాదని, ప్రజల యొక్క విశ్వాసాన్ని చూరగొనడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు పాల్గొన్నారు.

# రాత్రి భోజనం తిన్న తర్వాత స్నానం చేయవచ్చా..!

ఈ మధ్యకాలంలో కాలంతో సంబంధం లేకుండా ఉక్కపోత ఎక్కువగా వస్తున్న సమయంలో ఒళ్లంతా చెమట జిడ్డు వలన చాలా చికాకుగా అనిపిస్తూ ఉంటుంది. ఇటువంటి సమయంలో స్నానం పదేపదే చేయాలనిపిస్తుంది..అయితే చాలామంది రాత్రి పడుకునే ముందు స్నానం చేయడం అలవాటుగా మారుతూ ఉంటుంది. ముఖ్యంగా దుమ్ము ధూళితో కూడిన శరీరంతో ఇంటికి వచ్చిన వారందరూ కూడా కచ్చితంగా స్నానం చేస్తూ ఉంటారు. అయితే ఇలా ఉదయం సాయంత్రం వేళ స్నానం చేయడం వల్ల లాభమా నష్టమా అనే విషయం ఇప్పుడు ఒకసారి మనం తెలుసుకుందాం. రాత్రిపూట స్నానం చేయడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చాలా అధ్యయనాలలో నిరూపితం అయింది. రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉండాలి అంటే ఇన్ఫెక్షన్ బారిన పడకూడదు అందుకే ఎక్కువ సమయం పాటు మురికి దుమ్ము చర్మం వంటి మీద ఎలాంటి ఇన్ఫెక్షన్ లేకుండా ఉండాలి తరచూ స్నానం చేస్తూ ఉండటం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. అలాగే ఈ దుమ్ము వల్ల ఎండ వల్ల చర్మం చాలా నిర్జీవంగా మారుతూ ఉంటుంది అందుచేతనే దీనికి తేమ చాలా అవసరం.. స్నానం చేయడం వల్ల మన శరీరం మురికి వదిలి చాలా శుభ్రంగా తయారవుతుంది. రాత్రిపూట స్నానం చేయడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి రాత్రిపూట చల్లని నీటితో స్నానం చేయడమే మంచిది.. గోరువెచ్చని నీటితో స్నానం చేశారు అంటే నిద్ర పట్టేందుకు కాస్త సమయం పడుతుందట..అంతేకాకుండా నిద్ర లేవడానికి కూడా చాలా ఇబ్బంది అవుతుందట.అలాగే స్నానం చేయాలనుకుంటే స్నానం చేసిన తర్వాతే భోజనం చేయడం మంచిది. భోజనం చేసిన తర్వాత స్నానం చేయడం చాలా ప్రమాదకరమని నిపుణులు తెలియజేస్తున్నారు. అందుకే చాలామంది నిపుణులు సైతం రాత్రిపూట స్నానం చేయకూడదని విషయాన్ని సూచిస్తూ ఉంటారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**